వాయిస్ ఆఫ్ ప్రజలు

గురువారం, మే 14, 2026

# రెండు ఢిల్లీ పార్టీలు కలిసి ముందుకు సాగుతున్నాయి: ఎంపీ వద్దిరాజు

### రాష్ట్రంలో కాంగ్రెస్ పాలననా? బీజేపీ పాలననా?

### కరీంనగర్ ఘటనలపై పోలీసుల నిర్లక్ష్యంపై విమర్శలు




హైదరాబాద్, ప్రతినిధి (వాయిస్ టుడే): రాష్ట్రంలో అసలు కాంగ్రెస్ పాలన నడుస్తుందా? లేక బీజేపీ పాలిస్తున్నదో అర్థం కాని పరిస్థితి నెలకొన్నదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. ఢిల్లీ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కై ముందుకు సాగుతున్నాయని ఆరోపించారు. వారం పది రోజులుగా కరీంనగర్‌లో హైడ్రామా నడుస్తోందని, నగల దుకాణంలో జరిగిన దోపిడీ తర్వాత మాజీ మంత్రి గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయం, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వాహనంపై దాడులు జరిగాయని తెలిపారు. అయినప్పటికీ పోలీసులు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి బీఆర్ఎస్‌ను లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగుతున్నాయని, కరీంనగర్ ఘటనలే దీనికి నిదర్శనమన్నారు. ప్రధాన ప్రతిపక్షాన్ని ఉమ్మడి శత్రువుగా భావించి దాడి చేయడమే ఆ రెండు పార్టీల లక్ష్యమని ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని "మాతో కలిసి నడవండి" అని బహిరంగంగా కోరిన విషయాన్ని గుర్తు చేశారు. బీజేపీ పార్లమెంటులో బీఆర్ఎస్‌పై విమర్శలు చేస్తున్నప్పటికీ, కాంగ్రెస్ ఎంపీలు ఖండించకపోవడం ఆశ్చర్యకరమన్నారు. పోక్సో చట్టం కింద కేసు నమోదైన ప్రతి సందర్భంలో సిట్ వేస్తారా? ఇది ఏదైనా కుంభకోణమా? అంటూ పోలీస్ అధికారులను ఎంపీ రవిచంద్ర ప్రశ్నించారు.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన బండి సంజయ్ బెదిరింపు ధోరణిలో మాట్లాడటం తగదన్నారు. "ఎదుటివారికి కుటుంబాలు ఉన్నాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలి" అని సూచించారు. సిట్ విచారణకు సహకరిస్తారా లేదా అన్నది స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలు బీసీ వర్గానికి చెందిన అమ్మాయి అని, ఆమెకు అన్యాయం జరిగితే బీఆర్ఎస్ సహించదని స్పష్టం చేశారు. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని, పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.

## తెలంగాణలో ఎన్డీయే కూటమి

కూడా ఎన్డీఏ కూటమి ఏర్పాటు చేసి అధికారంలోకి రావాలన్నద్దే బీజేపీ పెద్దల లక్ష్యంగా కనిపిస్తోంది ఇక దానికి ముందు అంటే కొద్ది నెలల్లో జరగబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఎన్డీయే కూటమి పోటీ పడాలని చూస్తోంది అని అంటున్నారు. అంటే ఇది లిట్మస్ టెస్ట్ లాంటిది అన్న మాట. మూడు పార్టీలకు జనాదరణ ఎలా ఉంది అన్నది ఈ ఎన్నికల్లో తెలుస్తుంది అని భావిస్తున్నారు. ఆంధ్ర పార్టీలుగా ముద్రపడ్డ జనసేన టిడిపిలను జిహెచ్ఎంసి ఎన్నికల్లో జనాలు కనుక ఆదరిస్తే ఖచ్చితంగా 2028 నాటికి అసెంబ్లీ ఎన్నికల్లో ఈ కూటమి పోటీకి తయారుగా ఉంటుంది అని అంటున్నారు. ఇక చూస్తే ఇప్పటివరకు తెలంగాణ బిజెపి నేతలకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చిన పార్టీ పెద్దలు ఇప్పుడు స్వయంగా తామే అన్నీ పర్యవేక్షించాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. ఎందుకంటే తెలంగాణ బిజెపి నేతలు పూర్తిస్థాయిలో పార్టీని బలోపేతం చేయలేకపోతున్నారు అన్న నిర్ణయానికి కేంద్ర పెద్దలు వచ్చినట్టుగా చెబుతున్నారుతెలంగాణాలో ఎవరితోనూ పొత్తులు వద్దు తామే సొంతంగా అధికారులను బిజెపిని తెస్తామని చెప్పిన కాషాయం నేతలు తలోదిక్కుగా విడిపోయి వర్గ పోరుని పెంచి పోషిస్తున్నారు. పార్టీని బలోపేతం చేసే చర్యలకు దిగటం లేదు. ఈ పరిణామాల నేపథ్యంలో ఎన్నాళ్లు గడిచిన బిజెపి ప్రతిపక్షంలోనే వెనక సీట్ లోనే ఉంటుంది అని కేంద్ర పెద్దలు భావిస్తున్నారు. దాంతో గేర్ మార్చి స్పీడ్ పెంచాలని స్వయంగా నరేంద్ర మోడీ నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. ఈ క్రమంలోనే తెలుగుదేశం పార్టీని జనసేనను కలుపుకుంటే తెలంగాణ అంతటా క్షేత్రస్థాయిలో బిజెపికి అవసరమైన బలం సమకూరుతుందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ని బీఆర్ఎస్ ని గట్టిగా ఢీ కొట్టి తాము అధికారంలో వచ్చేందుకు వీలు అవుతుందని బీజేపీ పెద్దలు నమ్మకంగా ఉన్నారని తెలుస్తోంది. ఈ క్రమంలో బీజేపీ పెద్దలు టీడీపీతో పొత్తుల విషయంలో తెలంగాణ బిజెపి నేతల సూచనలు కాని వాళ్ళ అభ్యంతరాలను కానీ పట్టించుకునే అవకాశాలు ఏమాత్రం కనిపించట్లేదు. చంద్రబాబుతో పొత్తు వద్దు అని తెలంగాణ బిజెపి నేతలు గతంలో చెప్పి ఉన్నా కానీ ఇప్పుడు ఆ పరిస్థితి అయితే లేదు. కేంద్ర బీజేపీ నేతలు చంద్రబాబుతోనూ పవన్ తోనూ పొత్తుకు కుదిరించే పనిలో ఉన్నారని అంటున్నారు. దాంతో తెలంగాణలోనూ ఎన్డీఏ కూటమి రాబోయే ఎన్నికలకు సంసిద్ధమైన సూచనలు స్పష్టంగా కనిపిస్తుంది దీంతో తెలంగాణ రాజకీయంలో పెను మార్పులు సంభవిస్తాయని అంతా అంటున్నారు

# ఎన్నికలపై సర్కార్ మీనమేషాలు

విమర్శలకు తావిస్తున్నది. ఇప్పటికిప్పుడు ఎన్నికలకు వెళితే ప్రతికూల ఫలితాలు వస్తాయని కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతున్నదా? లేక ఏదైనా ప్రత్యేక వ్యూహంతోనే తాత్సారం చేస్తోందా? అన్న ప్రశ్నలు ఇప్పుడు తలెత్తు తున్నాయి. ప్రజాప్రతినిధుల పాలన లేకపోవడంతో ప్రస్తు తం డివిజన్లలో ప్రత్యేక అధికారుల పాలన నడుస్తున్నది. వారు సామాన్యుల సమస్యలను, అభివృద్ధి పనులను గాలికొదిలేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అయినప్పటికీ, రాష్ట్రప్రభుత్వం నుంచి ఎలాంటి కదలిక కనిపించడం లేదు. మూడు కార్పొరేషన్ల విస్తీర్ణం ప్రస్తుతం 2,053 చదరపు కిలోమీటర్ల మేర ఉంది. ఇంత భారీ విస్తీర్ణం ఉన్న నగరంలో ప్రజలు ఎన్నుకున్న పాలకులు (కార్పొరేటర్లు) లేకుండా అభివృద్ధి సాధ్యం కా దని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రోడ్ల మరమ్మతులు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి పనులు పాలకుల పర్యవేక్షణ లేక గాడితప్పాయని చెబుతున్నారు. జీహెచ్ఎంసీలో బీఆర్ఎస్‌కు తిరుగు లేని బలంగా ఉన్నదనేది అందరూ ఒప్పుకునేదే. అందుకు ఇక్కడ ఎమ్మెల్యేల సంఖ్యాబలమే అందుకు నిదర్శనం. అర్బన్ ఓటర్ల విషయానికి వస్తే, బీజేపీ వైపే అనుకూలమైన పవనాలు వీస్తున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. మొదటి నుంచీ అర్బన్ ఓటర్లలో బీజేపీకి పట్టు ఉండటం, కోర్ అర్బన్ ఏరియాల్లో బీజేపీకి ఎమ్మెల్యేలు, ఎంపీలూ ఉండటం ఆ పార్టీకి కలిసొచ్చే అంశమని చెప్పవచ్చు.ఎంపీల విషయానికొస్తే అధికార కాంగ్రెస్ పార్టీకి బలం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, జరిగిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేసింది. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కే అత్యధిక స్థానాలు దక్కాయిఅయినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు జీహెచ్ఎంసీ ఎన్నికలు నిర్వహించడం లేదనే ప్రశ్న తలెత్తుతున్నది. మూడు పార్టీలకు సమానమైన బలం ఉన్నప్పుడు, సాధారణంగా అధికార పార్టీకి మరింత అనుకూలం ఉంటుంది కనుక.. త్వరగా ఎన్నికలు నిర్వహిస్తే, సానుకూల ఫలితాలే వస్తాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.ప్రస్తుతం నగరంలో ప్రత్యేక అధికారుల పాలనలోనే సాగుతున్నది. స్థానిక సమస్యల పరిష్కారానికి ఎవరిని సంప్రదించాలో తెలియక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు ఉంటేనే క్షేత్రస్థా యిలో సమస్యలు పరిష్కారం అవుతాయని వారు అభిప్రాయపడుతున్నారు. మూడు కార్పొరేషన్ల పరిధిలో ఎమ్మెల్యేల సంఖ్య 18 నుంచి 27 మందికి పెరిగే అవకా శం ఉంది.అయినప్పటికీ, కార్పొరేటర్లు లేకపోవడంతో పాలన, అభివృద్ధి పనులపై ప్రతికూల ప్రభావం పడతున్నది. పాత గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 150 డివిజన్లు డీలిమిటేషన్‌తో 243 డివిజన్లయ్యాయి. విలీన మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల పరిధిలో మరో 57 డివిజన్లు ఏర్పాటయ్యాయి. అలా డివిజన్ల సంఖ్య 300కి పెరిగింది.ముంబైలో గతంలో అమలు చేసిన ఎన్నికల వ్యూహా న్ని హైదరాబాద్‌లోనూ అమలు చేసే అవకాశం ఉందని ప్రచారం సాగుతున్నది. బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) పరిధిలో 2017 తర్వాత, ఇటీవల బల్దియా ఎన్నికలు జరిగాయి. సుదీర్ఘకాలం తర్వాత, తాజాగా బల్దియా కౌన్సిల్ కొలువదీరింది. దీంతో ఏళ్లపాటు అక్కడ ప్రత్యేక అధికారుల పాలన సాగింది. ఆ సమయంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు డివిజన్ల విభజన, జనాభా సమతుల్యత వంటి సంస్కరణలు చేపట్టాయి.దీనివల్ల రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే, ఆ పార్టీ రాజకీయపరమైన ప్రయోజనాలు పొందా యి. ఇప్పుడు హైదరాబాద్ విషయంలోనూ కాంగ్రెస్ సర్కారు అదే మార్గంలో వెళ్లే సంకేతాలు కనిపిస్తున్నాయి. డివిజన్ల సంఖ్య పెంచడం, ఇతర సంస్కరణలు చేపట్టడ చూస్తుంటే, అది బీఎంసీ మాడల్‌లో భాగమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రజాప్రతినిధుల పాలన లేకపోవడం పరిణమించింది. ప్రత్యేకాధికారులు సమస్యలను సమర్థంగా పరిష్కరించలేకపోతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే అదనుగా కొం దరు నాయకులు నగరవాసుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా మేల్కొని ఎన్నికలను త్వరగా నిర్వహించి, పాలనను పట్టాలెక్కించకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయంగా నష్టపోయే ప్రమా దం ఉందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. నగరవాసుల్లో అసంతృప్తి తీవ్రస్థాయికి చేరుకోకముందే, బల్దియా ఎన్నికల దిశగా అడుగులు వేయాలని సూచిస్తున్నారు.వాస్తవానికి నగరవాసులు తమ సమస్యల పరిష్కారం కోసం స్థానిక ప్రజాప్రతినిధులను సంప్రదిస్తుంటా రు. అసలు.. ప్రజాప్రతినిధులే లేకపోతే, తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలి.. ఏ అధికారిని సంప్రదించాలి.. తమ సమస్యలకు ఎలా పరిష్కారం లభిస్తుందని నగరవాసులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల నిర్వ హణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనకడుగు వేయడం వెనుక రాజకీయ లెక్క లు ఉన్నట్లు కనిపిస్తున్నది.డివిజన్ల విభజన, కొత్త ప్రాంతాల కూర్పు వంటి అంశాలను సాకుగా చూపి కాలయాపన చేస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఓటమి భయంతోనే ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేస్తోందని మండిపడుతున్నాయి. డివిజన్లు పెంచడం, జీహెచ్ఎంసీ పరిధిలోకి కొత్తగా కొన్ని ప్రాంతాలను చేర్చడం, బల్దియాను మూడు కార్పొరేషన్లుగా విభజించడమంతా వ్యూహా త్మక ఆలస్యమేనని

## రోప్ తెగి కిందపడిన లిఫ్ట్... తెలంగాణ మంత్రికి తప్పిన ప్రమాదం

### కరీంనగర్ ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ప్రమాదం

### రైతును పరామర్శించి వస్తుండగా ఘటన

### మొదటి అంతస్తు నుంచి కిందపడిన లిఫ్ట్

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు స్వల్ప గాయాలు



తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు పెను ప్రమాదం తప్పింది. ఆయన లిఫ్ట్‌లో ఉండగా రోప్ తెగిపోయింది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ఆయనను బయటకు తీశారు. కరీంనగర్‌లో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఉన్న ఒక రైతును పరామర్శించేందుకు ఆయన వెళ్ళిన సమయంలో ఈ ప్రమాదం జరిగింది. లిఫ్ట్ రోప్ తెగిన ఘటనలో మంత్రికి స్వల్ప గాయాలయ్యాయి. వైద్యులు ఆయనకు చికిత్స అందించారు. మంత్రి రైతును పరామర్శించేందుకు మొదటి అంతస్తు నుంచి కిందకు వచ్చేందుకు లిఫ్ట్ ఎక్కారు. లిఫ్ట్ కిందకు వస్తుండగా సాంకేతిక లోపం కారణంగా రోప్ తెగి ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో లిఫ్ట్ ఫస్ట్ ఫ్లోర్ నుంచి కిందకు పడిపోయింది. దీంతో మంత్రి లిఫ్ట్‌లో ఇరుక్కుపోయారు. వెంటనే స్పందించిన భద్రతా సిబ్బంది, పోలీసులు లిఫ్ట్ తలుపు తెరిచి మంత్రిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు.

# బండి భగీరథ్‌పై పోస్టర్లు..

జీహెచ్ఎంసీ సిబ్బంది కొందరు తొలగించారు. ఈ క్రమంలోనే రోడ్లపై వెళ్తున్న పలువురు వాహనదారులు ఆగి.. ఎందుకు తొలగిస్తున్నారంటూ ప్రశ్నించారు. మరోవైపు.. హైదరాబాద్ మెట్రో రైలులో కూడా కొంతమంది వ్యక్తులు.. పోస్టర్లు పట్టుకుని.. బండి భగీరథ్ అనే వ్యక్తి కనిపించడం లేదని.. తెలిస్తే డయల్ 100కు ఫోన్ చేయాలని ప్రచారం చేశారు. ఇక గత కొన్ని రోజులుగా బండి భగీరథ్ సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉంచాడని.. అతడి ఆచూకీ ఇంకా దొరకలేదని పోలీసులు పేర్కొంటున్నారు.ఇక ఈ కేసులో దర్యాప్తు చేస్తున్న కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ నేతృత్వంలోని సిట్.. బండి భగీరథ్ ఇవాళ మధ్యాహ్నం 2 గంటలకు విచారణకు హాజరు కావాలని మంగళవారం రోజునే నోటీసులు జారీ చేసినప్పటికీ.. అతడు రాకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మరోవైపు.. తనపై నమోదైన పోక్సో కేసును కొట్టివేయాలంటూ.. బండి భగీరథ్ ఇటీవలె తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం గమనార్హం. అయితే ఆ పిటిషన్ గురువారం విచారణకు రానుంది.

### అమ్మాయి మైనర్ కాదా....

గత కొన్ని రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా పెను సంచలనం రేపిన బండి భగీరథ్ పోక్సో కేసు వ్యవహారంలో సినిమాను మించిన ట్విస్ట్‌లు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే బాలిక తల్లి బండి భగీరథ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. మొదట పట్టించుకోలేదని.. ఆ తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరేడ్ గ్రౌండ్స్ సభలో తల్లికుమార్తెలం ఆత్మహత్య చేసుకుంటామని తేల్చి చెప్పడం, సోషల్ మీడియాలో బండి భగీరథ్‌కు సంబంధించిన ఫోటోలు, వీడియోలు, ఆడియోలు వైరల్ కావడం.. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదనే విమర్శల నేపథ్యంలో.. బండి భగీరథ్‌పై పోక్సో కేసును నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై పోలీసులు సరైన సమయంలో చర్యలు తీసుకోలేదంటూ వచ్చిన వార్తలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. డీజీపీ సీవీ ఆనంద్‌కు ఆదేశాలు జారీ చేయగా.. సిట్ ఏర్పాటు చేసి విచారణ జరుపుతున్నారు.అయితే తాజాగా ఈ కేసులో మరో కోణం వెలుగులోకి వచ్చింది. బండి భగీరథ్ కేసులో బాధితురాలిగా పేర్కొంటున్న బాలిక వయసుపై ఇప్పుడు తీవ్ర చర్చ జరుగుతోంది. బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన నేపథ్యంలో అసలు బాధితురాలు వయసు కీలకంగా మారింది. ఆ బాలికకు 2 వేర్వేరు బర్త్ సర్టిఫికెట్లు ఉన్నట్లు ప్రచారం జరగడం ఈ కేసులో బిగ్ ట్విస్ట్‌గా మారింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) అధికారులు జారీ చేసిన బర్త్ సర్టిఫికెట్‌లో ఆ బాలిక పుట్టిన తేదీ 2008 ఆగస్ట్ 12వ తేదీ అని ఉంది. అదే రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అధికారులు జారీ చేసిన బర్త్ సర్టిఫికెట్‌లో పుట్టిన తేదీ 2010 ఆగస్ట్ 12వ తేదీ అని ఉండటం ఇప్పుడు ఈ కేసులో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.బాధితురాలికి బర్త్ సర్టిఫికెట్లు రెండు వేర్వేరుగా ఉండటంతో ఇప్పుడు ఈ కేసులో గందరగోళం నెలకొంది. ఈ కేసులో విచారణ జరుపుతున్న సిట్ అధికారులు కూడా బాధితురాలికి సంబంధించిన బర్త్ సర్టిఫికెట్లపై ఫోకస్ పెట్టారు. ఆ నేపథ్యంలోనే గత కొన్నేళ్లుగా స్కూల్ సర్టిఫికెట్లలో ఆ బాధితురాలు నమోదు చేసిన పలు పుట్టిన తేదీ వివరాలను కూడా దర్యాప్తు అధికారులు పరిశీలిస్తున్నారు. అందులో వేర్వేరు పేర్లు, వేర్వేరు పుట్టిన తేదీలు ఉండటంతో ఈ కేసు విచారణ అధికారులకు కొత్త తలనొప్పిగా మారింది.ఇక 2021లో ఆ బాలికపై నమోదైన మైనర్ డ్రైవింగ్ కేసు ఛార్జిషీట్‌లో ఆమె వయస్సు 15 ఏళ్లుగా పేర్కొన్నట్లు తెలుస్తోంది. మరోవైపు.. బాధితురాలి కుటుంబానికి రూ.వందల కోట్ల ఆస్తులు ఉన్నాయని ప్రచారం జరుగుతున్న వేళ.. వారికి రేషన్ కార్డు మాత్రమే ఉందని సమాచారం. ఈ పోక్సో కేసులో రోజుకో రకమైన విషయాలు, ట్విస్ట్‌లు చోటు చేసుకుంటుండటంతో.. కేసును తేల్చేందుకు సిట్ అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

### అరెస్ట్ చేసి తీరుతాం

రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసు వ్యవహారంపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్.. ఈ కేసులో వస్తున్న ఆరోపణలను తోసిపుచ్చారు. బండి భగీరథ్‌పై నమోదైన కేసు విచారణలో ఎలాంటి ఆలస్యం జరగడం లేదని తేల్చి చెప్పారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతూ ఉందని వెల్లడించారు. బండి భగీరథ్‌ను తప్పకుండా అరెస్ట్ చేస్తారని.. అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదని స్పష్టం చేశారు.ఈ క్రమంలోనే బండి భగీరథ్ అరెస్ట్ కాకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వమే ఆడ్డుపడుతోందని వస్తున్న విమర్శలను కొట్టిపారేసిన మహేష్ కుమార్ గౌడ్.. అతడు అరెస్ట్ అవకుండా అడ్డుకోవడం ఎవరి వల్లా కాదని పేర్కొన్నారు. ఈ కేసు నుంచి బండి భగీరథ్‌ను తప్పించే అవసరం తమకు లేదని వెల్లడించారు. ప్రస్తుతం బండి భగీరథ్ పరారీలో ఉన్నట్లు తెలిసిందన్న టీపీసీసీ చీఫ్.. ఈ కొద్ది రోజుల్లోనే అతడు విదేశాలకు పారిపోయాడని మాత్రం తాము అనుకోవడం లేదని తెలిపారు. ఒకవేళ నిజంగానే అతడు వేరే దేశాలకు వెళ్లిపోయినా.. అక్కడి నుంచి మళ్లీ భారత్‌కు రప్పించడం అంత పెద్ద కష్టం కాదని తేల్చి చెప్పారు.ఇక ఈ పోక్సో కేసులో దర్యాప్తును వేగవంతం చేసిన కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ నేతృత్వంలోని సిట్ అధికారులు.. ఇవాళ విచారణకు రావాలని బండి భగీరథ్‌కు నిన్ననే నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. మైనర్ బాలికపై లైంగిక దాడి చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథ్‌ను విచారణ జరిపి ఈ కేసులో మరిన్ని వివరాలను సేకరించాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని బండి భగీరథ్‌కు నోటీసులు ఇవ్వగా.. అసలు అతడు హాజరు అవుతాడా లేదా అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

### ఆంజనేయస్వామిముందు ప్రమాణం చేస్తారా..

తెలంగాణలో సంచలనం రేపిన బండి భగీరథ్ పోక్సో కేసు వ్యవహారంలో గత కొన్ని రోజులుగా తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో బండి భగీరథ్‌పై ఆరోపణలు చేసిన బాధితులను బెదిరించలేదని హనుమాన్ గుడిలో తడిబట్టలతో బండి సంజయ్ ప్రమాణం చేయాలని.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. నిజంగా బండి సంజయ్ హనుమాన్ భక్తుడు అయితే.. బండి భగీరథ్‌ను కొడుకును పోలీసులకు అప్పగించాలని సూచించారు. బండి సాయి భగీరథ్ రోజూ ఎక్కడ తిరుగుతున్నాడో బండి సంజయ్‌ను అడగాలని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.సోమవారం నుంచి ఆదివారం వరకు ఏ దేవుడిని ప్రార్థిస్తామో చెప్పే బండి సంజయ్.. తన కుమారుడు సాయి భగీరథ్ సోమవారం నుంచి ఆదివారం వరకు ఎవరిని కొడుతాడు.. ఎవరిపై అఘాయిత్యానికి పాల్పడుతాడు.. ఏ పబ్లో ఉంటాడు.. ఏ హుక్కా సెంటర్లో గడుపుతాడో చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ నిజంగా హనుమాన్ భక్తుడేనా అని ప్రశ్నించారు. అయితే బండి సంజయ్ కానీ.. అతని కుమారుడు బండి సాయి భగీరథ్ కానీ.. ఏనాడైనా హనుమాన్ మాల ధరించారా.. హనుమాన్ చాలీసా ఎపుడైనా చదివారా అని నిలదీశారు. ఈ క్రమంలోనే ఒక వీడియో రిలీజ్ చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. సుదీర్ఘ ట్వీట్ చేశారు. మనమంతా కాలినడకన, భక్తిశ్రద్ధలతో పాదయాత్ర చేస్తుంటే బండి సంజయ్ కొడుకు మాత్రం ఎందుకు బెంజ్ కార్లలో తిరుగుతున్నాడని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. సీతమ్మ కోసం ఆంజనేయస్వామి లంకను తగలబెట్టి.. సొంత తల్లి కాకపోయినా సీతమ్మనే తల్లిగా భావించి.. జీవితాంతం దేవతగా ప్రార్థించారని గుర్తు చేశారు. పెళ్లి చేసుకోకుండా జీవితాంతం ఒంటరిగా గడిపి, పరాయి స్త్రీని కన్నెత్తి కూడా చూడని ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. కానీ సాయి భగీరథ్ మాత్రం.. మైనర్ అమ్మాయిపై అత్యాచారం చేసి.. ఎందుకు తప్పించుకొని తిరుగుతున్నాడని నిలదీశారు.తడిబట్టలతో వచ్చి హనుమాన్ ఆలయంలో.. బాధిత అమ్మాయి తల్లిని బెదిరించింది నిజమా, కాదా అని చెప్పమని అడగాలని ఆర్ఎస్ ప్రవీణ్ డిమాండ్ చేశారు. బండి సంజయ్ నిజమైన హనుమాన్ భక్తుడైతే.. ఆయన కుమారుడిని తక్షణమే పోలీసులకు అప్పగించమని నిలదీయండని పేర్కొన్నారు. హిందువుగా గర్విద్దాం.. హిందువుగా జీవిద్దాం.. తప్పు చేసిన హిందువును ప్రశ్నిద్దాం అంటూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు.

### బీఆర్ఎస్ నేతలకు ఉత్సాహం ఎందుకు- ఓవైసీ ప్రశ్న

తెలంగాణలో తీవ్ర దుమారం రేపుతున్న కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోక్సో కేసుకు సంబంధించి.. ఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు.. ఈ వ్యవహారంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారని.. అయితే గతంలో వారి ప్రభుత్వం ఉన్నప్పుడు జరిగిన ఘటనలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని అసదుద్దీన్ ఓవైసీ ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ మైనర్ బాలికపై అత్యాచార ఘటన.. దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిందని.. అప్పుడు ఏం చేశారని నిలదీశారు.2022లో కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన జూబ్లీహిల్స్ మైనర్ బాలిక అఘాయిత్యం కేసును ప్రస్తావించిన అసదుద్దీన్ ఒవైసీ.. ఈ కేసులో ఒక ప్రభుత్వ బోర్డు ఛైర్మన్ కుమారుడు నిందితుడిగా ఉన్నాడని తీవ్ర ఆరోపణలు వచ్చాయని గుర్తు చేశారు. అయితే జూబ్లీహిల్స్ మైనర్ బాలిక రేప్ కేసులో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏంటో ఒక్కసారి గుర్తు చేసుకోవాలని హితవు పలికారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జరిగిన కేసుపై అప్పుడు మౌనంగా ఉండి.. ఇప్పుడు జరిగిన ఘటనలపై మాత్రం.. అరిచి గోల చేయడం బీఆర్ఎస్ నేతలు అనుసరిస్తున్న ద్వంద్వ నీతికి నిదర్శనం అంటూ అసదుద్దీన్ ఓవైసీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ క్రమంలోనే బండి సంజయ్ కుమారుడి కేసును ప్రస్తావించారు. బండి భగీరథ్‌కు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్న వారు.. ఆరోజున ఏం చేశారని నిలదీశారు.తనపై ఎంతో ప్రేమ ఉన్నట్లు బీఆర్ఎస్ నేతలు నటిస్తున్నారని.. కానీ గతంలో ఒక ఆలయం సమీపంలో జరిగిన ఘటన విషయంలో ఎలా వ్యవహరించారు, ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు అనేది ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ పార్టీ.. వ్యవస్థలను ఎలా ఉపయోగించుకుందో మర్చిపోయి ఆ పార్టీ నేతలు ఇప్పుడు మాట్లాడుతున్నారని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో జరిగిన నిజాలను కప్పిపుచ్చి.. రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని తేల్చి చెప్పారు. ఇది బీఆర్ఎస్ పార్టీకి ఎదురుదెబ్బ అవుతుందని హెచ్చరించారు.ఇక బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా ఇతర నేతల తీరుపై తీవ్రంగా మండిపడిన అసదుద్దీన్ ఒవైసీ.. బీఆర్ఎస్ పార్టీ పగ్గాలను మళ్లీ కేసీఆర్ తన చేతుల్లోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. ఎందుకంటే కేసీఆర్ తర్వాత పార్టీ బాధ్యతలు చేపట్టిన వారికి జ్ఞాపకశక్తి చాలా తక్కువగా ఉన్నట్లు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన ఘటనలు మర్చిపోయి.. ఇప్పుడు నీతులు మాట్లాడటం విడ్డూరంగా ఉందంటూ విమర్శించారు.

# (PRISM) జాన్సన్ రెడీ మిక్స్ ప్లాంటును మూసి వేయడంతో రోడ్డున పడ్డ కార్మికులు

**కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం**

**టి.సత్య ప్రసాద్ బాబు, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి**

నాచారం (వాయిస్ టుడే): నాచారం పారిశ్రామికలో ఉన్న (PRISM) జాన్సన్ లిమిటెడ్ రెడీ మిక్స్ ప్లాంట్ కార్మికులకు సంఘీభావం తెలిపిన ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ బాబు బుధవారం రెడీమిక్స్ ప్లాంట్ వద్ద కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించి సంఘీభావం తెలియజేయటం జరిగింది. రెడీమిక్స్ యజమాన్యం అక్రమంగా మూసివేయడంతో గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులు రోడ్డున పడ్డారు, కార్మికులకు ఎలాంటి పరిష్కారం చేయకుండా రెడీమిక్స్ ప్లాంట్ అమ్మేందుకు ప్రయత్నిస్తుందని వారు ఆరోపించారు.ఈ సందర్భంగా టి. సత్య ప్రసాద్ బాబు ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ రెడీమిక్స్ లో పనిచేస్తున్న కార్మికులు గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు రెడీమిక్స్ ప్లాంట్ ను అక్రమంగా మూసివేసి, విక్రయించేందుకు యాజమాన్యం ప్రయత్నిస్తుంది , పరిశ్రమ మూసివేతకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలు పాటించకుండా కార్మికులను దూర ప్రాంతాలకు బదిలీ చేయడం ద్వారా అన్యాయం చేస్తున్నారని వారు డిమాండ్ చేశారు.



పరిశ్రమ మూసివేతకు రెండు నెలల ముందుగా కార్మికులకు మరియు ప్రభుత్వానికి సమాచారం ఇచ్చి ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని కార్మిక చట్టాలు చెబుతున్నప్పటికీ, ఎలాంటి అనుమతులు తీసుకోకుండా రెడీమిక్స్ ప్లాంట్ ను మూసివేత చర్యలు చేపట్టడం పూర్తిగా చెట్టు విరుద్ధమని వారు అర్పించారు. ప్రభుత్వం మరియు లేబర్ కమిషనర్ వెంటనే స్పందించి యాజమాన్యంతో చర్చించి కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే విధంగా చెయ్యాలని వారు కోరారు..ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు గిరిబాబు, ఏఐవైఎఫ్ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు వికాస్ రెడ్డి, రెడీమిక్స్ ప్లాంట్ కార్మికులు నరసింహ, బుల్ ప్రధాన్, వెంకట్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జేపీసీ సంస్థల వ్యవస్థాపకులు నల్లా రాధాకృష్ణ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ సమావేశం

నాచారం (వాయిస్ టుడే):నాచారం లోని బహుజన సాహిత్య అకాడమీ కార్యాలయం లో సీనియర్ సిటిజన్స్ సమావేశం నిర్వహించారు. జేపీసీ సంస్థల వ్యవస్థాపకులు నల్లా రాధాకృష్ణ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎం వి రామ్ చంద్ర మూర్తి, స్టేట్ అసిస్టెంట్ ట్రెజరర్ వీఎ ప్రేమ్ కుమార్ గౌడ్, జిల్లా జజ మెంబర్ పడా ల సాయిబాబా, మామిడాల రాజి రెడ్డి, ఆకేపోగు ప్రమోద్ మహారాజ్, ఎ. విష్ణు, కొమ్మగాళ్ళ వెంకటేష్, వీణ రజాక్, మారుపాకల శేఖర్ రెడ్డి, మల్కారీ అశోక్ బాబు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్రం వైఫల్యం

**ఎన్.టి.ఏ రద్దు చేయాలి**

**VJS రాష్ట్ర అధ్యక్షుడు మాసంపల్లి అరుణ్ కుమార్**



నాచారం (వాయిస్ టుడే):కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నీట్ పరీక్ష గత 22 లక్షల మంది విద్యార్థుల కలలను చిన్నాభిన్నం చేస్తోందని, పరీక్షలను పారదర్శకంగా నిర్వహించడంలో విఫలమవుతూ వరుస పేపర్ లీకేజీలకు కారణమవుతున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్.టి.ఏ) ను తక్షణమే రద్దు చేసి, పరీక్షల నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలని విద్యార్థి జన సమితి (ఎజీూ) రాష్ట్ర అధ్యక్షుడు మాసంపల్లి అరుణ్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, మే 3న దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షలో జరిగిన లీకేజీల కారణంగా రాత్రింబవళ్లు కష్టపడి చదివిన లక్షలాది మంది విద్యార్థుల శ్రమ వృథా అయిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో పరీక్షల నిర్వహణపై రాష్ట్రాల హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించి, మొత్తం వ్యవస్థను ఎన్.టి.ఏ చేతుల్లో పెట్టడంతో పారదర్శకత పూర్తిగా దెబ్బతిందని, ఫలితంగా వరుసగా పేపర్ లీకేజీలు జరుగుతున్నాయని విమర్శించారు.

గతంలో 2024లో జరిగిన నీట్, నెట్ పరీక్షల పేపర్ లీకుల కారణంగా దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వచ్చినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సంస్కరణలు చేపట్టకుండా మళ్లీ అదే నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తోందని అన్నారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. తక్షణమే నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర న్యాయ విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లీకేజీల వల్ల నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్.టి.ఏ ను రద్దు చేసి, ప్రవేశ పరీక్షల నిర్వహణ అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



## డ్రైవర్ శివంకి రావలసిన వేతనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

కుత్బుల్లాపూర్ మే 13 (వాయిస్ టుడే ): మేడ్చల్ నియోజకవర్గంలోని పూడూరు లో" శివం అనే డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా డీసీఎం డ్రైవర్ గా పని చేయడం జరుగుతుంది... కొన్ని అనివార్య కారణాల వల్ల ఓనర్ యాదగిరి, డ్రైవర్ శివం నీ డ్యూటీ లో నుంచి తీసివేయడం జరిగింది... డీసీఎం ఓనర్ యాదగిరి, ఒక నెల వేతనం మొత్తం 16000/- వేల రూపాయలు డ్రైవర్ కి ఇవ్వాల్సి ఉండగా అవి ఇవ్వకుండా డ్రైవర్ శివం ని ఇబ్బంది పెడుతూ ఇవ్వాల్సిన వేతనం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తూ అతని పంపించేవాడు అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ శివం కి జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నాడు.. ఆ తర్వాత వెంటనే స్పందించిన రవి హుటాహుటిన డీసీఎం ఓనర్ యాదగిరి దగ్గరికి వెళ్లి అతని తో మాట్లాడి శివం కి రావలసిన వేత్తనం గురించి వివరించారు ఒక నెల వేత్తనం మొత్తం 16000/- వేల రూపాయలు, డ్రైవర్ శివం ఇప్పించడం జరిగింది... డ్రైవర్ శివం, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో... అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సిపిఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్**



కుత్బుల్లాపూర్ మే 13(వాయిస్ టుడే ): దేశవ్యాప్తంగా వైద్య విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ (న్ఈఈటీ) పరీక్షలో వరుసగా జరుగుతున్న అవకతవకలు విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ తీవ్రంగా ఖండించారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు అపారమైన శ్రమ, ఖర్చుతో ఈ పరీక్షకు సిద్ధమవుతుంటే, ప్రశ్నాపత్రాల లీకేజీలు, మాస్ కాపీయింగ్, మార్కుల మానిప్యులేషన్ వంటి ఘటనలు విద్యా వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని ఆయన అన్నారు. బీజేపీ మోడీ అవలంబిస్తున్న విధానాలు విద్యను కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి నెట్టివేయడం, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలహీనపరచడం వల్లే ఇటువంటి అవినీతి పెరుగుతోందని ఉమా మహేష్ పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభకు న్యాయం జరగాలంటే పరీక్షల నిర్వహణలో సంపూర్ణ పారదర్శకత ఉండాలని, కేంద్ర ప్రభుత్వం మరియు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (న్ టీ ఏ) వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. గతంలో జరిగిన అక్రమాలకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, అక్రమాలకు బీజేపీ పూర్తిగా సహకరిస్తున్నట్లు కనిపిస్తుందని,మేము నిజాయితీ పరులం అని అబద్దాలు చెప్పుకోవడం బీజేపీ కె చెల్లిందని,నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే విధానాలను సహించబోమని, అవసరమైతే విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమాలు చేపడతామని ఉమా మహేష్ హెచ్చరించారు.

## ఎక్సైజ్ చట్టలకు, నిబంధనలకు విరుద్ధంగా విక్రహిస్తున్న మద్యం షాపులు వెంటనే తొలగించాలి

**- సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్**




కుత్బుల్లాపూర్ మే 13(వాయిస్ టుడే ): గండిమైసమ్మ చౌరస్తా నుండి మియాపూర్ వరకు మెయిన్ రోడ్డు పై ఉన్న మద్యం పాలసీలకి విరుద్ధంగా ఉన్న మద్యం షాపులను వెంటనే తొలగించాలని సిపిఐ ఆధ్వర్యంలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ పోలీసు సీఐకీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ మద్యం పాలసీ ప్రకారం మెయిన్ రోడ్డులు, జాతీయ రహదారులో, గుడులు, పాఠశాలలకు కనీసం వంద మీటర్ల దూరంలో మద్యం విక్రహించాలి అని గుర్తు చేశారు. కానీ రహదారులో మద్యం పాలసీకి వెతిరేకంగా మెయిన్ రోడ్డుపై ఏదేచ్ఛగా మద్యం విక్రయలు కొనసాగుతున్నాయి అని అన్నారు. ముఖ్యంగా వి- లిక్కర్, చివాస్ వైన్ షాప్, స్పిరిట్ వైన్ షాప్, ఎస్విడీ లిక్కర్ షాప్ తదితర మద్యం షాప్లు ఎక్సైజ్ పాలసీ, నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు చేస్తున్నారు అని వారు అన్నారు. రీసెంట్గా వి-లిక్కర్ వైన్ షాప్ వద్ద రహదారి పై వెళ్తున్న ఒక షిఫ్ట్ కారు సడన్ గా వి-లిక్కర్ వైన్ షాప్ వద్ద ఆగడం వల్ల వెనక నుండి వస్తున్న వాటర్ ట్యాంక్ కారును బలంగా గుద్దడం వల్ల కారు వెనక భాగం డ్యామేజ్ అయింది. అలాంటి అనేక సంఘటనలు రహదారుల పై జరగడం సర్వసధారణం అవుతున్నాయి. తద్వారా అమాయకుల ప్రాణాలు పోతున్నాయి అని అన్నారు. కనుక మద్యం పాలసీ, నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్న మద్యం షాపులను వెంటనే తొలగించాలని, అలాగే నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రశాంత్ హిల్స్, ఇంద్రన్న కాలనీ, రాజీవ్ గృహకల్ప, సాయి నగర్, ఎన్టీఆర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్, ఇందిరమ్మ కాలనీ, తదితర ప్రాంతాలలోని మద్యం బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పొన్నాకంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



## కమిటీలతో కాలయాపన చేస్తే తెలంగాణలో మరో ఉద్యమం తప్పదు

**తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి**

హైదరాబాద్, మే 13: కమిటీలతో కాలయాపన చేస్తే తెలంగాణలో మరో ఉద్యమం తప్పదని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి హెచ్చరించారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను మరిచి చారిత్రక తప్పిదం చేసిందని ఆరోపించారు. ఆ తప్పులను సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మూట కట్టుకోవద్దని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గతంలో ప్రకటించిన విధంగా ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని, రూ. 25వేల గౌరవ వేతనం ఇవ్వాలని, 100 ఎకరాల్లో అమరవీరుల స్మృతి వనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు ప్రభుత్వ పరంగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఉద్యమ కారుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, 50 శాతం సబ్సిడీతో 1 కోటి రూపాయల రుణం వ్యాపార నిమిత్తం ఇవ్వాలని, రూ. 25 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని అన్నారు. కేకే కమిటీని స్వాగతిస్తూ అందులో ముఖ్య సంఘాలకు చోటు ఇవ్వాలని కోరారు. జూన్ 2వ తేదీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వరకు ఉద్యమకారుల డిమాండ్లను పరిష్కరించాలని, కమిటీల పేరుతో కాలయాపన చేస్తే తెలంగాణలో మరో ఉద్యమం తప్పదని అన్నారు. జేఏసీ ప్రధానకార్యదర్శులు గాజుల యాదగిరి, మోత్కూరి మల్లేష్, టి.శోభారాణి, రాపాక శ్రీశైలం, రహీమున్నీసా బేగం, కర్నె లక్ష్మీ, చిలుక శారద, జి. విజయ లక్ష్మీ, డి.వెంకట లక్ష్మీ, రాజు గౌడ్, వి.అరుణ, కె. లలిత, కె.సత్య, షాజహాన్, గందమాల యాదగిరి, లాలా దేవ, రాజ్ మహమ్మద్, ఎ. స్వప్న, మల్లారం పద్మ, కూరాకుల శ్యామల, ఎస్.రాజయ్య, బి.గోదావరి, సి. దేవానంద్, పి.నర్సయ్య, ఎల్.వనజలక్ష్మీ, టి.మణేమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్పీఐ (ఎ) తెలంగాణ రాష్ట్ర కమిటీలు రద్దు

**రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (అ ) జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్**

హైదరాబాద్, మే 13: భారత రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పీఐ -ఎ) తెలంగాణ రాష్ట్ర కమిటీ, అనుబంధ సంఘాల కమిటీలను జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే ఆదేశాల మేరకు రద్దు చేస్తున్నామని జాతీయ కార్యదర్శి పేరం నాగేశ్వర్ రావు గౌడ్ తెలిపారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ పటిష్టత కోసం వచ్చే జూన్ మొదటి వారంలో సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో రాందాస్ అత్వాలే తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన నూతన కమిటీ ని ప్రకటిస్తారని తెలిపారు. వచ్చే జిహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీతో కలిసి తమ పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ, ఆర్పీఐ అన్ని డివిజన్లలో పోటీ చేసి అధికంగా డివిజన్లను సాధించుకుంటుందని చెప్పారు. మహిళల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లును తీసుకువస్తే పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్రానికి చెందిన 8 మంది లోక్ సభ సభ్యులు వ్యతిరేకించడాన్ని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఇందిరాపార్కు వద్ద ధర్నా చేపట్టడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## జూనియర్ సివిల్ జడ్జ్‌గా వదినపల్లి రత్నకుమారి

**ఇంగ్లీష్ యూనియన్ హై స్కూల్ విద్యార్థిని నియామకం**

ఇంగ్లీష్ యూనియన్ హై స్కూల్, కవాడిగూడ పాఠశాల 2015-16 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థిని వదినపల్లి రత్నకుమారి పాఠశాలకు విచ్చేసి తాను జూనియర్ సివిల్ జడ్జ్‌గా నియమితులై ప్రస్తుతం రామన్నపేట భువనగిరి యాదగిరి జిల్లా కోర్టులో తన విధులు నిర్వహిస్తున్నానని పాఠశాల కరస్పాండెంట్ , ప్రిన్స్‌పాల్ మరియు ఉపాధ్యాయులకు తన ధన్యవాదాలు తెలియజేస్తూ తన ఎదుగుదలకు ఈ పాఠశాల తనకు పదవతరగతి వరకు ఇచ్చిన బేసిక్ స్టాండర్డ వల్లే ఇది సహాయపడిందని తను ఈ సంధర్భంగా గుర్తుచేసుకొని తన హర్షాన్ని వ్యక్తం చేశారు. కరస్పాండెంట్ పులిగారి గోవర్దన్ రెడ్డి , ప్రిన్స్‌పాల్ స్వర్ణలత మరియు ఉపాధ్యాయులు కృష్ణవేణి, మనీష్ తదితరులు ఆమెకు సన్మానం చేయడం జరిగింది.

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
గురువారం 14 మే 2026

## కాచిగూడ మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహంలో 15 న ఉచిత మేగా వైద్య శిబిరం

హైదరాబాద్: మే 13;( వాయిస్ టూ డే): మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం కాచిగూడ, రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్స్ సహకారంలో ఈ నెల 15వ తేదీన ఉచిత మేగా వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు వసతి గృహం వ్యవస్థాపక కుటుంబ సభ్యులు దడువై రాఘవేందర్, దడువై రాధాకృష్ణ, ఏనుగుల మాణిక్ ప్రభు, మోరా సంపత్, మాజీ ట్రస్టీలు ఆకుల పాండురంగారావు, మంద సూర్యప్రకాష్ లు తెలిపారు. మంగళవారం కాచిగూడ లోని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహంలో వారు మీడియాతో మాట్లాడుతూ.. దేవాదాయశాఖ కమీషనర్ హనుమంతరావు ఆదేశాల మేరకు మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం దేవాదాయశాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం. సత్యచంద్రారెడ్డి నేతృత్వంలో ఉచిత మేగా వైద్య శిభిరం జరుగుతుందన్నారు. కిమ్స్ సన్ షైన్ కార్డియాలజీ హెచ్ ఓ డీ డాక్టర్ శ్రీధర్ కస్తూరి, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ చందర్ తేజవత్ ల ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించనున్నారని తెలిపారు. ఆర్థోపెడిక్, కార్డియాలజీ, ఆప్తమాలజీ, ఫెర్టిలిటీ కౌన్సిలింగ్, జనరల్ ఫిజిషియన్, బీపీ, జీఆర్ బిఎస్, బిఎండి, వెయిట్, 2 డిఈకో, ఈసీజీ తదితర వైద్య విభాగాల వైద్య నిపుణులు పాల్గొంటారని వారు తెలిపారు. ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు కోరారు.



## కుత్బుల్లాపూర్‌లో వివాహ శుభాకార్యాలు, గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మే 13 (వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గంలోని పలు వివాహ శుభాకార్యలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా కొంపల్లి లో జరిగిన గడ్డం రాజేందర్ రెడ్డి గృహప్రవేశ వేడుకకు హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రమాదంలో గాయపడిన పాత్రికేయుడు శేషారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద

కుత్బుల్లాపూర్ మే 13(వాయిస్ టుడే ) పాత్రికేయుడు శేషారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ పాత్రికేయులు శేషారెడ్డిని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకొని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొలుకుల జైహింద్. రుద్ర అశోక్. వేణు యాదవ్. పాపిరెడ్డి. సాయిలు యాదవ్. రాయి విగ్నేష్. మైలారం రాజు. సాయి నరసింహ. పాల్గొన్నారు.



## మే 16న సెంట్రింగ్ పనులు బంద్

**సెంట్రింగ్ రేట్లు పెంచాలని కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్.**

**సీతాఫల్మండి సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్..**

నాచారం (వాయిస్ టుడే):సెంట్రింగ్ రేట్లు పెంచాలని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీతాఫల్మండి సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే 16న సెంట్రింగ్ పనులు బంద్ కు పిలుపు నిస్తున్నామని అసోసియేషన్ అధ్యక్షులు అంబాల రాజేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం అసోసియేషన్ కార్యాలయం ముందు బంద్ పోస్టర్ను ఆవిష్కరించి వివిధ రాజకీయ పార్టీల నాయకులకు జిహెచ్ఎంసి అధికారులకు, వారసు గూడా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కు బంద్ కు సంబంధించిన లెటర్ ను అందజేశారు. అనంతరం అంబాల రాజేశ్వరరావు మాట్లాడుతూ సీతాఫల్మండి సెంట్రింగ్ కాంట్రాక్టర్లు, కార్మికులు గత కొంతకాలంగా నిర్మాణ రంగంలో ఆర్థిక పరమైన ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో ముడి సరుకుల ధరలు రవాణా ఖర్చులు నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, కానీ గత కొన్ని నెలలుగా సెంట్రింగ్ పనులకు చెల్లిస్తున్న రేట్లు మాత్రం పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో కాంట్రాక్టర్లు వందలాది మంది కార్మికులు ఆధారపడిన కుటుంబాలు గడపడం కష్టంగా మారిందన్నారు. వెంటనే ఖర్చులకు అనుగుణంగా సెంట్రింగ్ రేట్లు పెంచాలని, కార్మికుల సంక్షేమ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పని ప్రదేశాల్లో ఎదురవుతున్న ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసమే మే 16న సెంట్రింగ్ పనులు నిలిపివేసి నిరసన తెలుపుతున్నామని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు రవికుమార్, నర్సింగ్ రావు, శ్రీనివాస్ రావు, సుబ్బారావు, సోమయ్య, సిద్దయ్య, యాదగిరి, లక్ష్మీనరసు, వెంకటేష్, లింగం, హుస్సేన్, సంపత్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి సమస్యల పరిష్కారానికి కమిషనర్‌ను కలిసిన బండి రమేష్



కూకట్ పల్లి : మే 13(వాయిస్ టుడే) : కూకట్‌పల్లి నియోజకవర్గ సమస్యల పరిష్కారార్థం టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ బుధవారం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజనను మర్యాదపూర్వకంగా కలిసి పలు అభివృద్ధి అంశాలపై వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డ్ నుంచి హఫీజ్‌పేట్ వెళ్లే రహదారిని విస్తరించి కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టాలని, స్వాన్ లేక్ నాలా అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్‌ను కోరారు. అలాగే భువన విజయం షటిల్ గ్రౌండ్ నిర్వహణను ప్రైవేట్ వ్యక్తుల నుంచి తీసుకుని జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కేపీహెచ్‌బీ కాలనీ పరిధిలో ఎమినిటీస్ కోసం కేటాయించిన ఖాళీ స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, జిల్లా గ్రంథాలయ సంస్థను కేపీహెచ్‌బీ కాలనీలో ఏర్పాటు చేయాలని రమేష్ వినతిపత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్‌కు కమ్యూనిటీ హాల్ కేటాయించాలని కోరారు. అల్లాపూర్ స్మశానవాటికలో మిగిలిపోయిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి జూన్ 2న ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు సూచించినట్లు తెలిపారు. ఈ సమస్యలపై కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు బండి రమేష్ పేర్కొన్నారు.



## సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

నాచారం (వాయిస్ టుడే):మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని నాచారం సీఐ ధనుజయ గౌడ్ అన్నారు. నాచారం పీఎస్ పరిధి వి ఎస్ టి కాలనీ లో ఎస్ ఎస్ యువసేన మరియు కాలనీ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన ప్రజా అవగాహన సదస్సులో పాల్గొన్న సీఐ ధనుజయ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్ నంబరు డయల్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల ప్రమాదాలు, మహిళల భద్రత మరియు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. యువత మరియు మహిళలు సమాజ నిర్మాణంలో బాధ్యతయుతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విదేశి మారక ద్రవ్యం నిలువలను భారత దేశ గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోది

**పులిగారి గోవర్ధన్ రెడ్డి**

**రాష్ట్ర గ్రామ పంచాయతి ట్రిబ్యునల్ మాజీ మెంబర్**



హైదరాబాద్ నిర్వహించిన సభలో దేశ ప్రజలనుద్దేశించి కొన్ని సూచనలు చేశారు. ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలు, ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాల వల్ల మన దేశ విదేశీ మారక ద్రవ్యం తగ్గిపోతుంది. మన దేశం సుమారు నూటికి 85% పెట్రోల్, డీజిల్, ఎల్.పి.జి, వంట నూనెలు, యూరియా, బంగారం వంటి వాటిని మనం విదేశాలనుండి దిగుమతి చేసుకోవడం వల్ల మన విదేశి మారక ద్రవ్య నిలువలు తరిగిపోతున్న సంధర్భంలో దేశప్రజలనుద్దేశించి ప్రధాని మోదీ పెట్రోల్, డీజిల్, గ్యాస్, వంటగ్యాస్ వినియోగాన్ని తగ్గించుకోవాలని, బంగారాన్ని ఒక సంవత్సరాం పాటు కొనడం మరియు విదేశి ప్రయాణాలను వాయిదా వేసుకోమన్నారు. ప్రజలు ద్విచక్రవాహనాలు, కార్లకు బదులుగా మెట్రో రైల్వే సేవలను వినియోగించుకోవలన్నారు. ఒక దేశప్రధానిగా రాజకీయ వేత్తగా రాబోయే క్లిష్ట సమస్యలను అధిగమించడానికి ప్రజలను జాగృతపరిచారు. గతంలో పలు సంధర్భాలలో ప్రభుత్వాలు, ప్రధానమంత్రులు ఇటువంటి సమస్య ఎదురయినప్పుడు దేశ ప్రజలకు వాస్తవాలను తెలియజేసి సమస్యను అధిగమించిన సంధర్భాలున్నాయి. భాధ్యతగల దేశ పౌరులుగా విజ్ఞతతో ప్రధాని చెప్పిన సూచనలు పాటించి రాబోయే ఆర్థిక క్లిష్ట సమస్యలను అవగాహన చేసుకొని అధిగమించాలి.

## బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఎం.డీ సోనీ మృతి

**తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర.. జైలు శిక్ష**

**మంచి ఆత్మీయుడుని కోల్పోయాను: వినయ్ భాస్కర్**



కాజీపేట,వాయిస్ టుడే: బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మైనార్టీ శాఖ రాష్ట్ర కార్యదర్శి,వరంగల్ పశ్చిమనియోజకవర్గ ముఖ్య నాయకుడు మహమ్మద్ యాకూబ్ (సోనీ) గుండెపోటుతో బుధవారం మధ్యాహ్నం నగరంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో మృతిచెందారు. సోనీ నాటి టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో చురుకుగా పనిచేస్తూ మాజీ ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్ కు ఆత్మీయ సోదరుడిగా ముద్ర వేసుకున్నారు. సోనీ తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక కేసులపాలై,జైలు జీవితం గడిపారు. కాజీపేటలో అన్ని పార్టీల నాయకులతో చేదోడుగా వాదోడుగా ఉంటూ మంచి పేరు సంపాదించుకున్న సోనీ మృతి పట్ల అన్ని పార్టీల నాయకులు తమ విచారం వ్యక్తం చేశారు. తాజా మాజీ కార్పొరేటర్లు సంకు నర్సింగ్,విజయ శ్రీ సయ్యద్ రజాలీ,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్, నాయకులు దువ్వ కనకరాజు,పాలడుగుల శివకుమార్,సుంచు అశోక్,సిరిమల్ల దశరథం, బెదరకోట రంజిత్,బరిగెల వినయ్ తదితరులు సోని మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

**ఆత్మీయుడుని కోల్పోవడం తీరనిలోటు..**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎం.డీ సోనీ అకాల మరణం తీరని లోటు అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్,మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంచి ఆత్మీయుడుని కోల్పోవడం తీరని లోటని..సోనీ వంటి నిబద్ధత కలిగిన నాయకుని మృతి పార్టీకి,తనకు వ్యక్తిగతంగా తీరని నష్టం అని తెలిపారు. సోనీ కుటుంబానికి అండగా ఉంటానని..అధైర్యపడవద్దని భరోసానిచ్చారు.



## వరి, మొక్కజొన్న కొనుగోలు, గోదాములకు తరలింపుపై జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే13: నిర్మల్ జిల్లాలో వరి మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ, ధాన్యం గోదాములకు సకాలంలో తరలింపు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్,జిల్లా ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు కొనుగోలు కేంద్రాల పనితీరు ధాన్యం నిల్వలు, రవాణా సదుపాయాలు, హమాలీలు లారీల అందుబాటు తదితర అంశాలపై చర్చించారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ధాన్యం రవాణా ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు జిల్లాలో మొత్తం 16 చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధాన్యం అక్రమ రవాణా, తూకాల్లో అక్రమాలు, మధ్యవర్తుల జోక్యాన్ని అరికట్టేందుకు జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తగిన బందోబస్తు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తదితరులు పాల్గొన్నారు.



## రొయ్యపల్లి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రొయ్యపల్లి సర్పంచ్ పోచ గౌడ్

నర్సాపూర్ (వాయిస్ టుడే): రొయ్యపల్లి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రొయ్యపల్లి సర్పంచ్ పోచ గౌడ్ వాయిస్ టుడే నర్సాపూర్ రొయ్యపల్లి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఉండేది కానీ ఈ సంవత్సరం ధాన్యం కొనుగోలు సెంటర్ రొయ్యపల్లి గ్రామానికి సంబంధించి మాకు ఇచ్చినటువంటి లిస్టులో రాలేదు కాబట్టి మేము అక్కడి ధాన్యాన్ని కొనుగోలు చేయలేమని సీఈఓ శ్రీనివాస్ చెప్పగా ఇట్టి విషయమై గ్రామ సర్పంచ్ పోచ గౌడ్ రొయ్యపల్లి రైతులతో కలిసి సంగారెడ్డి లోని డిసిఓ గారిని కలిసి విషయం తెలపడం జరిగింది గతంలో జరిగినటువంటి కొన్ని కారణాలవల్ల అక్కడి కొనుగోలు సెంటర్ ను తీసివేయడం జరిగిందని చెప్పినారు వెంటనే రొయ్యపల్లి గ్రామ సర్పంచ్ పోచ గౌడ్ మరియు రైతులతో కలిసి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గారిని కలిసి జరిగిన విషయం చెప్పగా తను వెంటనే డిసిఓ గారిని మరియు కలెక్టర్ గారితో ఫోన్లో మాట్లాడడం జరిగింది మన సొసైటీ చైర్మన్ దుర్గా రెడ్డి గారి సహకారంతో కలెక్టర్ గారిని పలుమార్లు రైతులతో సర్పంచ్ పోచ గౌడ్ గారు కలిసి జరిగిన విషయం మొత్తం కలెక్టర్ గారితో చెప్పగా కలెక్టర్ గారు స్పందించి తిరిగి యధావిధిగా రొయ్యపల్లి గ్రామంలో వరి కొనుగోలు సెంటర్ ను ఏర్పాటు చేయగలరని డి సి ఓ గారికి చెప్పడంతో ఈరోజు ఉదయం సొసైటీ చైర్మన్ దుర్గా రెడ్డి స్థానిక సర్పంచ్ పోచ గౌడ్ ఆధ్వర్యంలో రొయ్యపల్లి గ్రామంలో కొనుగోలు కేంద్రం కొబ్బరికాయ కొట్టి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రొయ్యపల్లి సర్పంచ్ పోచ గౌడ్ మరియు రైతులు పాల్గొన్నారు ఇందుకు రైతులు చాలా సంతోషం వ్యక్తం చేశారు ఈ కొనుగోలు సెంటర్కు సహకారం చేసినటువంటి పెద్దలు రాజి రెడ్డి గారికి దుర్గా రెడ్డి గారికి గ్రామ సర్పంచ్ పోచ గౌడ్ గ్రామ రైతులు గ్రామపెద్దలు కృతజ్ఞతలు తెలిపినారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 13: నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో విద్యావరోత్సవాల్లో భాగంగా దివ్యాంగా విద్యార్థులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఉపకరణాలను, కిట్లను పంపిణీ చేశారు. త్వరలో దివ్యాంగుల కోసం పెద్ద ఎత్తున క్యాంప్ ఏర్పాటు చేసేదిశగా కృషి చేస్తానని తెలిపారు. అలాగే దివ్యాంగ పిల్లల పోషణ లో తల్లి తల్లిదండ్రుల పాత్ర గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ భోజన్న, స్థానిక కౌన్సిలర్ గంజి రాజు సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు నారాయణ రెడ్డి పట్టణ కౌన్సిలర్లు జింక సూరి శ్రీరామోజీ నరేష్, అర్జున్ శశాంక్, సాత్విక్, తో పాటు పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.



## సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందజేత

ఖమ్మం, మే, 13( వాయిస్ టుడే ): రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సిఫారసు మేరకు ప్రభుత్వం నుంచి మంజూరైన జవీ=ఖీ చెక్కులను బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఖమ్మం నగరం బుర్హాన్ పురంకు చెందిన శెట్టి ప్రవీణ్ కుమార్, ఇల్లెందు మండలం కట్టుగూడెం గ్రామానికి చెందిన రామలింగాచారి లు అనారోగ్యం తో చికిత్స పొంది సి.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆ మేరకు మంజూరైన రూ. 1,08,000 ల విలువైన చెక్కులను ఎంపీ రవిచంద్ర వ్యక్తిగత సహాయకుడు సయ్యద్ ఇస్మాయిల్ బాధితులకు అందజేశారు.

## నాబి శిలా ప్రతిష్ట



సూర్యాపేట, మే13 (వాయిస్ టుడే (ప్రతినిధి) సూర్యాపేట జిల్లా, పెన్ పహాడ్ మండలంలోని చెట్ల ముకుందాపురం గ్రామంలో శ్రీ సీతాలపరమేశ్వరి, శ్రీ కనకదుర్గ పరమేశ్వరి, మారెమ్మ తల్లి, నాభిశిలా(బొడ్రాయి) ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరైన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావు, చెట్ల ముకుందాపురం సర్పంచ్ పోనుగోటి నరేందర్, మాజీ సర్పంచులు రావిరాల శోభారాణి, వర్కల లక్ష్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు వాస కృష్ణ, మాజీ అధ్యక్షుడు వాస వెంకటయ్య, మాజీ ఉప సర్పంచ్ గడ్డం శేఖర్, వర్కల గంటయ్య, న్యూ బంజారాహిల్స్ తండా సర్పంచ్ ధారవత్ రవీందర్ నాయక్, సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యండి అంజద్ అలి, చివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలిమినేటి అభినయ్, సేవదల్ జిల్లా అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దెబోయిన శ్రీనివాస్, చెంచల నిఖిల్,నాగు నాయక్, వాజిద్ మియా, పడిదల రవి, అబ్బాస్, శ్రీ హర్ష చౌదరి, గుంటూరు చిట్టి బాబు, అమృ నాయక్, బొప్పాని లలిత్ కుమార్, వికాస్ పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీపై ఆమ్ ఆద్మీ పార్టీ ఆగ్రహం

### కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి




నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 13: దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే 'నీట్' (న్ ఈ ఈ టి ) వంటి ప్రతిష్టాత్మక పరీక్షలో పదేపదే జరుగుతున్న పేపర్ లీకేజీలు దేశ విద్యా వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెడుతున్నాయని ఆమ్ ఆద్మీ పార్టీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. పేద, మధ్యతరగతి విద్యార్థులు ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఓర్చుకొని, సంవత్సరాల తరబడి కష్టపడి చదువుతుంటే.. పాలకుల వైఫల్యాలు, కొందరి అవినీతి వల్ల వారి భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తోందని పార్టీ విమర్శించింది. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మరియు నిర్మల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హైదర్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ ఘటన విద్యార్థుల ఆశలపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ఆయన ఇంకా ఏమన్నారంటే నైతిక బాధ్యత వహించాలి:నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి. కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి.

బీజేపీ వైఫల్యం గతంలోనూ పలు పరీక్షల్లో పేపర్ లీకేజీలు జరిగినప్పటికీ, బీజేపీ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈరోజు విద్యా మాఫియా రెచ్చిపోతోంది. ముఖ్యంగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే ఇలాంటి ఘటనలు పదేపదే వెలుగుచూడటం అనేక అనుమానాలకు తావిస్తోంది. సీబీఐ విచారణ జరగాలి: ఈ కుంభకోణం వెనుక ఉన్న అసలు సూత్రధారులను పట్టుకోవడానికి సీబీఐ (సి బి ఐ) చేత నిష్పక్షపాతంగా పారదర్శకంగా విచారణ జరిపించాలి. దోషులను కఠినంగా శిక్షించాలి. వ్యవస్థలో మార్పు రావాలి పరీక్షా విధానంలో తక్షణమే సమూల సంస్కరణలు తీసుకురావాలి. అప్పుడే విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఈ వ్యవస్థపై నమ్మకం కలుగుతుంది. విద్యార్థుల హక్కుల కోసం, పారదర్శక విద్యా వ్యవస్థ కోసం ఆమ్ ఆద్మీ పార్టీ నిరంతరం పోరాడుతుందని, బాధితులకు న్యాయం జరిగే వరకు తమ ఉద్యమం ఆగదని సయ్యద్ హైదర్ హెచ్చరించారు.



## మొక్క జొన్న బుట్టలతో కేదార్ నాథ్ ఆలయ నమూనా నిర్మాణం

### బేయర్ కంపెనీ వినూత్న ప్రదర్శన

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 13: నిర్మల్ జిల్లా భైంసా మండలం లోని మాటేగాం గ్రామ సమీపంలో బేయర్ కంపెనీ మొక్క జొన్నబుట్ట ల తో కేదార్ నాథ్ నమూనా ఆలయాన్ని నిర్మించి, వారం రోజుల పాటు భక్తుల సందర్శన కోసం ఉంచారు.. బుధవారం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ హాజరై ఆలయం లో పూజలు నిర్వహించారు. కంపెనీ వారు వినూత్న రీతిలో ప్రదర్శన చేపట్టడం అభినందనీయమన్నారు. మరింత నూతన వంగడాలను కంపెనీలు సృష్టించి అధిక దిగుబడి సాధించేలా పాటుపడాలని సూచించారు. కంపెనీ ప్రతినిధులు రైతులకు అవగాహన కల్పించి, రైతు లాభం పొందేలా చూడాలన్నారు. బేయర్ కంపెనీ డి కోల్డ్ మొక్కజొన్న 9217 రకం బాగుందన్నారు. కాలానికి అనుగుణంగా పంటలను వేస్తూ రైతులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నమూనా ఆలయాన్ని సందర్శించడానికి వచ్చిన ఎమ్మెల్యేకి స్వాగతించి, శాలువాతో సన్మానించారు. అదేవిధంగా ఈ సందర్శన క్షేత్రాన్ని చూడడానికి పెద్ద మొత్తంలో ప్రజలు తరలివస్తున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## దివ్యంగుల రాష్ట్ర ఉప అధ్యక్షుడు కుటుంబాని పరామర్శించిన నిర్మల్ జిల్లా స్పందన అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 13: నిర్మల్ జిల్లా కడెం మండలంలోని పెద్దురుకు చెందిన కడెం మండల దివ్యంగుల అధ్యక్షుడు రాష్ట్ర ఉప అధ్యక్షుడు తోట్ల క్రాంతి కుమార్ (43) 10.05.2026 గత నాలుగు రోజుల క్రితం ఆదివారం రోజున గుండె పోటుతో మరణించినరు. కావున ఈ విషయం తెలుసు కున్న స్పందన దివ్యంగుల అధ్యక్షులు ఇసక్ అలీ, స్పందన దివ్యంగుల నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాక్ పెల్లి సురేందర్ కలిసి కడెం పెద్దూర్ గ్రామానికి వెల్లి వారి భార్య మరియు ఇద్దరు కుమారులను కుటుంబ సభ్యులను పరామర్శించి సాగడ సానుభూతి తెలియజేసినరు. నిర్మల్ జిల్లా స్పందన దివ్యంగుల తరపున కుటుంబ నికి అండగా ఉంటామని హామీ ఇచ్చినారు.



## ఆమనగల్లులో ఆధ్యాత్మిక సేవ.. దేవాలయానికి భారీ విరాళం

### శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవాలయ అభివృద్ధికి సర్పంచ్ ఎలికట్టి భరత్--శ్రావణి దంపతుల రూ.1,00,116 ఆర్థిక సహాయం

వేములపల్లి మే 13(వాయిస్ టుడే ): నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో నూతనంగా నిర్మితమవుతున్న తిరుపతమ్మ, గోపయ్య, అంకమ్మతల్లి, నాగులమ్మతల్లి ఆలయాలు గ్రామానికి ఆధ్యాత్మిక శోభను తీసుకొస్తున్నాయి. గ్రామ ప్రజల ఆకాంక్షల మేరకు భక్తిశ్రద్ధలతో నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి దేవాలయానికి లక్ష్మీదేవిగూడెం సర్పంచ్ ఎలికట్టి భరత్--శ్రావణి దంపతులు రూ.1,00,116ల ఆర్థిక సహాయం అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. దేవాలయ నిర్మాణాభివృద్ధికి ఆయన అందించిన ఈ విరాళం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కర్త ఎలగపల్లి లక్ష్మీ వెంకటేష్ మాట్లాడుతూ, భక్తి భావంతో చేసిన ఈ సహాయం దేవాలయ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే భరత్ దంపతులు దేవాలయ నిర్మాణానికి కూడా భారీ విరాళం అందించడం ప్రశంసనీయమని గ్రామస్థులు కొనియాడారు. అనంతరం దేవాలయ కమిటీ నిర్వాహకులు భరత్--శ్రావణి దంపతులను ప్రత్యేకంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరాల కృపాకర్ రావు తదితరులు భక్తులు పాల్గొన్నారుద.



## మత్స్యకార సొసైటీ ఎన్నికల్లో బిచ్చాల శ్రీనివాసరావు ప్యానెల్ ఘన విజయం

ముదిగొండ మండలం మే 13 వాయిస్ టుడే : వల్లభి గ్రామంలో జరిగిన మత్స్యకార సొసైటీ ఎన్నికల్లో బిచ్చాల శ్రీనివాసరావు ప్యానెల్ విజయం సాధించి చైర్మన్ , వైస్ చైర్మన్ ,సెక్రెటరీ పదవులు కైవసం చేసుకున్నారు.బిచ్చాల శ్రీనివాసరావు ప్యానెల్ లో డైరెక్టర్లుగా ఏడుగురు గెలుపొందారు చైర్మన్ గా బిచ్చాల శ్రీనివాసరావు వైస్ చైర్మన్ గా వట్టికూటి జానకిరాములు,సెక్రెటరీగా అప్పారావు ను డైరెక్టర్లు ఎన్నికల అధికారుల సమక్షంలో ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారిని పలువురు కలిసి అభినందనలు తెలియజేశారు.




## సుల్తానాబాద్ కోర్టుకు వచ్చిన బీజేపీ నాయకులు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మే-13 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపాలిటీ లోని సుగ్లాంపల్లి ఇతర వద్ద కొనుగోలు ఐకెపి కేంద్రాల లో రైస్ మిల్లర్లతో కుమ్మక్కై అరకాలం పనిచేసి పండించిన పంట ఐకెపి కేంద్రంకు పంట తీసుకు వస్తె తాలు పేరుతో రైతులకు నష్టం జరుగకుండా బిజెపి నాయకులు అండగా నిలబడి ఎటువంటి కటింగ్ లేకుండా వెంటనే వడ్లు కొనుగోలు చేయాలని రెండు వేల ఇరవై మూడు ఏప్రిల్ మాసంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, రైతులు చేసినటువంటి ఐకెపి కేంద్రం పరిశీలన, రాస్తారోకోలో పాల్గొన్న బిజెపి నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా ఐపిసి సెక్షన్ నూట నలభై మూడు, మూడు వందల నలభై ఒకటి,నూట నలభై తొమ్మిది ల పేరుతో అక్రమంగా, కేసు నమోదు చేసి విచారణకు కోర్టుకు వెళ్లడం జరుగుతుంది. కోర్టుకు హాజరైన బిజెపి నాయకులు మాజీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు రావుల రాజేందర్, పెద్దపల్లి జిల్లా బిజెపి నాయకులు పోల్సాని సంపత్ రావు, తంగెళ్ళ రాజేశ్వరరావు, దాడి సంతోష్, ఎర్రోళ్ల శ్రీకాంత్, బెజ్జంకి దిలీప్, ఉప్పు కిరణ్, కొల్లూరి సంతోష్, ఉషణ అన్వేష్, వేగోళం మల్లికార్జున్ తదితరులు హాజరైనారు.



## ఖానాపూర్‌లో తెలంగాణ మోడల్ పాఠశాల, ఎ టి సి సెంటర్ ఏర్పాటు చేస్తాం : ఎమ్మెల్యే

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రజా ప్రతినిధుల అవగాహన సదస్సులో వెడ్మ బొజ్జు పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే13 ఖానాపూర్ : ఖానాపూర్ మండలం జి.వి.ఆర్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రజా ప్రతినిధుల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ,రాష్ట్ర గీతం ఆలకించారు, విద్యార్థుల నృత్యాలు తిలకించారు,ఎమ్మెల్యే మాట్లాడుతూ 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో బాగంగా విద్యా వ్యవస్త పైన సర్పంచులకు , మున్సిపల్ ప్రజా ప్రతినిధులకు అవగాహన కోసమే ఈ కార్యక్రమ ఉద్దేశం అని,ప్రజా ప్రభుత్వం లో పాఠశాలల అబివృద్ధి కొరకు మహిళా సంఘాల ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా విద్యార్థులకు అన్ని వసతులు కల్పించమని,రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సమానమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.త్వరలోనే ఖానాపూర్ కేంద్రంగా తెలంగాణ మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తాం, ఎ టి సి సెంటర్ ఏర్పాటు,మరియు పాలిటెక్నిక్ కలశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం అన్నారు.అవగాహన కార్యక్రమానికి హాజరైన సర్పంచులకు గ్రామ అబివృద్ధి కొరకు కలెక్టర్ తో మాట్లాడి 5 లక్షల రూపాయలు అదనంగా మంజూరు చేస్తాం అన్నారు.ప్రజా ప్రతినిధులు రానున్న విద్యా సంవత్సరంలో అదికంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చెరిపించేలా కృషి చేయాలన్నారు.ప్రభుత్వం విద్యార్థుల కొరకు చేస్తున్న కార్యక్రమాలను గ్రామాల్లో వివరించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ఎంపీడీఓ ఎంఈవో అధికారులు సర్పంచ్ లు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.




## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే13: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలానికి చెందిన 208 లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కులను మండల కేంద్రంలోనీ రైతువేదిక భవనంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. పెళ్లైన ఆడబిడ్డలకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామంటూ బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని అన్నారు. రైతులు, రైతు కూలీలు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు ఇలా అందరినీ మోసం చేసి అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరేష్, మండల బీజేపీ సీనియర్ నాయకులు గ్రామాల సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఆదానపు కలెక్టర్

నర్సాపూర్ హత్నూర, మే 13 (వాయిస్ టుడే): హత్నూర మండలంలోని దేవులపల్లి. చందాపూర్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ టీ.ఎల్ సంగీత ఆకస్మికంగా సందర్శించి ఆరబెట్టిన వరి ధాన్యం తేమశాతాన్ని పరిశీలించారు. కేంద్రాల వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి అవసరమైనన్ని గోని సంచులు ఉండేలా చూసుకోవాలని ఇబ్బందికి సూచించి రికార్డులను పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ధాన్యం అమ్ముకోవడానికి వచ్చిన రైతులకు కేంద్రాల వద్ద నీడ నీరు కల్పించాలని రైతులకు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవలసిన బాధ్యత కేంద్రాల వద్ద ఉన్న సిబ్బంది చూడాలని ఆదేశించారు. సిబ్బందికి కేంద్రాల వద్ద కానీ ధాన్యం రవాణా కు కావలసిన లారీలకు సంబంధించిన ఇబ్బందులు కలిగితే ఎప్పటికప్పుడు స్థానిక తహసిల్దార్ కు తెలియజేయాలని సూచించారు. అనంతరం సిరిపుర గ్రామ శివారులో గల ఆదిత్య రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసి రైస్ మిల్ కు వస్తున్న ధాన్యం నిలువలను రికార్డులను పరిశీలించారు.అలాగే రవాణాకు కావలసిన వాహనాలను తగిన సమయంలో పంపించాలని మిల్లర్లను ఆదేశించారు. ధాన్యం ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేకరించాలని అవకతవకలు జరిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని మిల్లర్ యజమానులను హెచ్చరించారు. కార్యక్రమంలో తహసిల్దార్ పర్వీన్ షేక్. ఎంపీడీవో శంకర్. ఐకెపి ఎపిఎం లు పాల్గొన్నారు.

VOICE OF PRAJALU వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
గురువారం 14 మే 2026



## ఆడబిడ్డల పెళ్లికి ఆర్థిక భరోసా

**ప్రతి ఆడబిడ్డ వివాహానికి కానుకగా రూ.10.వేల సహాయం**

**సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి**

ఝరాసంగం మే 13 (వాయిస్ టుడే) : జహిరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోని పేద కుటుంబాలకు చేయూతగా ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం బొడ్డు విఠమ్మ--బాలరాజు దంపతుల కుమార్తె క్రిష్ణవేణి వివాహ ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్, నూతన వధువును ఆశీర్వదించి, ఆమె పెళ్లి ఖర్చులకు తోడ్పాటుగా 10,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు భరోసాగా నిలుస్తూ, ఇకపై ప్రతి ఆడబిడ్డ వివాహానికి గ్రామం తరఫున పదివేల రూపాయల సహాయాన్ని అందిస్తామని విమల శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. వధువు కుటుంబ సభ్యులు తమ కుమార్తె వివాహానికి దొరికిన సహాయానికి సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, వార్డు సభ్యులు బాల్ రాజు, నరేష్, సీనియర్ నాయకులు మునిందర్ రెడ్డి, నర్సింహులు, సంజీవ్, మశ్చందర్, సిద్ధారెడ్డి, పాండురంగారెడ్డి, శ్రీనివాస్, అక్బర్, రాములు, బాబు, దావిడ్‌తో పాటు గ్రామస్థులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## దైవ స్వరూపిణి అనసూయ మాత

**- వైభవంగా దివ్య సంస్మరణ సభ**

**- ఆలయ నమూనా ఆవిష్కరణ**

ఝరాసంగం, మే 13 (వాయిస్ టుడే) : గత ఆరు దశాబ్దాలుగా భక్తులకు సేవలు అందిస్తూ, "మానవ సేవే మాధవ సేవ" అనే ధ్యేయంతో జీవితాన్ని త్యాగం చేసిన బర్దిపూర్ మాతృమూర్తి అనసూయ మాత దైవ స్వరూపిణి అని వివిధ ఆశ్రమాల మఠాధిపతులు, పీఠాధిపతులు కొనియాడారు. బుధవారం బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో అనసూయ మాత దివ్య సంస్మరణ సభను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఉదయం అనసూయ మాత ఆనంద నిలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా రుద్రాభిషేకం, మంగళ హారతి ఘనంగా చేశారు. అనంతరం ఆలయం వద్ద పాదుకలను ప్రతిష్టించి మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనాన్ని కల్పించారు. అమ్మవారి దివ్య సభ ధర్మసభలో వివిధ ప్రాంతాల పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, సంగ్రామ్ మహారాజ్, వీరేశ్వర శివాచార్య, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉజువల్ రెడ్డి అమ్మవారిని తదితరులు పాల్గొన్నారు.

సభలో వక్తలు మాట్లాడుతూ... అనసూయ మాత తన జీవితమంతా పేదలకు విద్యాదానం, వృద్ధాశ్రమం, ఉచిత వైద్య సేవ, ప్రభుత్వ ఆసుపత్రికి ఉచితంగా స్థలం, నిత్యం అన్నదానం, భక్తులకు సేవ, ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తూ ఒక తల్లిలా అందరికీ అండగా నిలిచారని తెలిపారు. భక్తులను ధర్మం వైపు నడిపిస్తూ సంప్రదాయాల నిలుపుదలకు అమ్మవారు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. అమ్మవారి ఆశయాలను కొనసాగిస్తూ భక్తులకు మరింత సేవలందిస్తామని ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం ప్రకటించారు. ఈ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందారు. బర్దిపూర్ దత్తగిరి ఉత్సవ కమిటీ సభ్యులు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



## తొర్రూరులో మొక్కజొన్న గోదాం మంజూరు

**పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాదరావు**

తొర్రూరు, మే 13 వాయిస్ టుడే : తొర్రూరు మండలంలోని మొక్కజొన్న రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే గోదాం మంజూరు చేసి రైతులను ఆదుకుందని అన్నారు. ఈ సందర్భంగా గురువారం పిఎసిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని సోమరం, తొర్రూర్ కొనుగోలు కేంద్రాల్లో భారీగా మొక్కజొన్నలు ఉండడంతో లారీలు రాక మరియు నిలువ చేయడానికి గోదాములు లేకపోవడంతో కొనుగోలు చేయడానికి తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి సహకారంతో తొర్రూర్ పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఉన్న గోదామును వాడుకోవడానికి అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. మండలంలో ప్రతి సంవత్సరం విస్తారంగా మొక్కజొన్న సాగు జరుగుతున్నప్పటికీ, సరైన నిల్వ సదుపాయాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. కరూర్ పిఎసిఎస్ పరిధిలోని రైతులు ఎవరు అధైర్య పడద్దని కొనుగోలు కేంద్రాలలో కాంట ఆయన ధాన్యాన్ని రైతులు సొంత ట్రాక్టర్లతో తీసుకువచ్చి గోదాములో దిగుమతి చేసుకోవాలని రైతులకు సూచించారు ట్రాక్టర్ కిరాయిలు కూడా ప్రభుత్వం అందిస్తదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో కాగిత శ్రీనివాస్, ప్రత్యేక అధికారి రమేష్, కార్యాలయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

**కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తున్నాయి**

**మాజీ ప్రభుత్వ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

**కార్మిక హక్కుల చైతన్య మాసోత్సవ పోస్టర్ ఆవిష్కరణ**



హనుమకొండ,వాయిస్ టుడే: సంఘటిత,అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు ఐక్యంగా ముందుకు వచ్చి తమ హక్కులను కాపాడుకునేందుకు పోరాడాలని మాజీ చీఫ్ విప్,మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం కార్మిక హక్కుల చైతన్య మాసోత్సవ సదస్సు అనంతరం పోస్టర్‌ను దాస్యం వినయ్ భాస్కర్ కార్మిక సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లుగా ఉద్యోగులు,కార్మికుల హక్కుల సాధన మరియు రక్షణ కోసం మే నెలలో కార్మిక మాసోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది ఉద్యోగ,కార్మిక హక్కుల చైతన్య మాసోత్సవాన్ని నిర్వహిస్తూ కార్మికుల్లో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని విమర్శించిన ఆయన కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

సమాన పనికి సమాన వేతనం, కనీస పని గంటలు,ఈఎస్ఐ,పీఎఫ్ వంటి ప్రాథమిక సౌకర్యాలు ఇప్పటికీ లక్షలాది మంది కార్మికులకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కార్మిక సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయని విమర్శించారు. కార్మికులు,ఉద్యోగుల పని ప్రదేశాలకు వెళ్లి హక్కులపై అవగాహన కల్పిస్తూ పోరాటంలో భాగస్వాములను చేస్తామని తెలిపారు. అనంతరం బీఆర్టీయూ బాధ్యులు నాయిని రవి మాట్లాడుతూ దాస్యం వినయ్ భాస్కర్ నాయకత్వంలో కార్మికుల పక్షాన పోరాటం కొనసాగుతోందన్నారు. గిగ్ వర్కర్లకు కార్మిక చట్టాలను వర్తింపజేసి సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. హనుమకొండ పట్టణంలో కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన స్థలాన్ని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించిన ఆయన ఆ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తిచక్ర ఆటో యూనియన్ అధ్యక్షులు ఈసంపెల్లి సంజీవ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు ఆ హామీ అమలు కాలేదన్నారు. ఫ్రీ బస్సు విధానం కారణంగా వందలాది మంది ఆటో డ్రైవర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు రాజు,గౌరె విజయ్,ఎండీ ఇస్మాయిల్,దూలం వెంకన్న,పున్నం చందర్, ఖలీల్, సదానందం, పానుగంటి శ్రీధర్,మహేందర్,శ్రీధర్ రెడ్డి, బాబు, శ్రీలత, విజయ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.




## సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు

## ఎస్సై బోనకల్

ఖమ్మం, మే 13( వాయిస్ టుడే): రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సరిహద్దుల్లో పాలడుగు క్రాస్ రోడ్డు చెక్ పోస్టులో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు బోనకల్ ఎస్సై వెంకన్న తెలిపారు. ముఖ్యంగా అక్రమ పశు రవాణాకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా తక్షణమే పోలీసులకు తెలియజేయాలి తప్ప, ఏ పరిస్థితుల్లోనూ నిందితులపై ప్రత్యక్ష దాడులకు పాల్పడి చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని స్పష్టం చేశారు.

# ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం



ఖమ్మం, మే 13( వాయిస్ టుడే): నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక గత పది సంవత్సరాల్లో 89 రకాల పరీక్ష పేపర్లు లీక్ అవ్వడం ప్రపంచ చరిత్రలోనే ఆశ్చర్యకర విషయమని భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఇటువంటి చేతకాని ప్రధానమంత్రిని భారతదేశం ఎప్పుడు చూడలేదని యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ అన్నారు, 22 లక్షల మంది విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం వ్రాసుకున్న నీట్ పరీక్ష పత్రం లీక్ అవ్వడాన్ని నిరసిస్తూ, కేంద్ర ప్రభుత్వ చేతకానితనం వల్లనే దేశంలో ఇటువంటి పరిణామాలు జరుగుతున్నాయని, తక్షణం ప్రధానమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం లోని స్థానిక జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం కూడలి వద్ద ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# బండి సంజయ్ కుమారుడి కేసుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి

**రాష్ట్రంలో చట్టం డబ్బు,అధికారం ఉన్నవారికి ఒకలాగా..లేనివారికి ఒకలాగా**

**ఆర్ఎస్ బ్రదర్స్‌లా వ్యవహరిస్తున్న బండి--రేవంత్**

**ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ స్థాయి దిగజారిపోయింది**

**తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రాష్ట్ర బీజేపీ నాయకులు**

**బీఆర్ఎస్ నేతలు దాస్యం విజయ్ భాస్కర్,రాకేష్ రెడ్డి విమర్శలు**




హనుమకొండ, వాయిస్ టుడే: కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పై నమోదైన పోక్సో కేసుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దాస్యం విజయభాస్కర్,రాకేష్ రెడ్డి లు డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి,మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో చట్టాల అమలుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో చట్టం లేనివారికి ఒకలా,డబ్బు మరియు అధికారం ఉన్నవారికి మరోలా అమలు అవుతోందా అనే చర్చ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోందని అన్నారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు పారదర్శకంగా ఉండాలని,ముఖ్యంగా చట్టాలను అమలు చేసే వ్యవస్థలు మరింత నిబద్ధతతో పనిచేయాలని వారు పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడిపై పోక్సో కేసు నమోదైందని,అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందని ఆరోపించారు.

అనంతరం ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ తాను బీజేపీలో 13 సంవత్సరాలు పనిచేశానని..బండి సంజయ్‌తో కలిసి రాజకీయంగా పనిచేసిన అనుభవం ఉందన్నారు. అయితే ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ స్థాయి దిగజారిపోయిందని విమర్శించారు. "ఆ పార్టీ కేంద్ర మంత్రి కుమారుడు తప్పించుకుపోయాడని స్టేట్మెంట్ లు రావడం బాధాకరం" అని వ్యాఖ్యానించారు. తనకు ఉన్న బీజేపీ మిత్రుల సమాచారం ప్రకారం బండి సంజయ్ కుటుంబానికి సంబంధించిన ఈ వ్యవహారం కారణంగా పార్టీ నేతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఒక బాధితురాలు ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా గంటల తరబడి వేచి ఉంచారు అని..అదే సమయంలో బాధితురాలిపైనే పోలీసులు కేసు నమోదు చేశారని ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటు బండి సంజయ్ కుమార్, అటు రేవంత్ రెడ్డి ఇద్దరూ రాజ్యాంగంపై ప్రమాణం చేసి పదవులు చేపట్టారని గుర్తుచేస్తూ "రాజ్యాంగంలో పోక్సో నిందితులను అరెస్ట్ చేయొద్దని ఎక్కడైనా ఉందా?" అని ప్రశ్నించారు. ప్రజల సమస్యల విషయంలో ఇద్దరూ ఒకే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ "బండి--రేవంత్ ఆర్ఎస్ బ్రదర్స్‌లా మారిపోయారు" అంటూ విమర్శించారు. బండి భగీరత్ కేసు విషయంలో ప్రభుత్వం కావాలనే ఆలస్యం చేస్తోందని ఆరోపించిన నేతలు "బండి భగీరత్ తప్పిపోలేదు.. దారి తప్పాడు" అంటూ వ్యాఖ్యానించారు. అతడిని కాపాడుకునేందుకు కొందరు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తప్ప మరెవ్వరూ ఈ అంశంపై మాట్లాడటం లేదని విమర్శించారు. "బండి ఇష్యూ కి పార్టీకి సంబంధం లేదు" అని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బండి సంజయ్ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఈ వ్యవహారంపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు నరెడ్ల శ్రీధర్, కుమార్, పానుగంటి శ్రీధర్,రాజ్ గోపాల్,గంధ్రకోట రాకేష్ యాదవ్, ప్రశాంత్, రాజేందర్,గువ్వ రాజేష్,సుమన్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడికి ఒక చట్టం.. కేంద్ర మంత్రి కుమారుడికి మరో చట్టమా?

**పోక్సో కేసు నిందితుడు బండి భగీరథ్‌ను రక్షిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు**

**అధికార మదంతో కేసులను నీరుగార్చడం మహిళా లోకానికే అవమానం**

**రేవంత్ రెడ్డి బీజేపీ తో లోపాయికార ఒప్పందం**

**బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి**

**వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ డిమాండ్**



కాజీపేట,వాయిస్ టుడే: తెలంగాణ రాష్ట్రంలో సామాన్యులకు ఒక చట్టం.. ప్రముఖులకు మరో చట్టం అమలవుతుందా..? అని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ పై నమోదైన పోక్సో కేసుకు సంబంధించి బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో అరూరి రమేష్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ ఫోక్సో కేసు నమోదు అయినా ఆ నిందితులను వెంటనే అరెస్టు చేసి విచారణ వేగవంతంగా పూర్తి అవుతుందని.. కానీ బండి సంజయ్ కొడుకు విషయంలో మాత్రం ప్రత్యేక చట్టాలు అమలు అవుతున్నట్లు కనిపిస్తుందని ఎద్దేవా చేశారు.

**రేవంత్ రెడ్డి లోపాయికార ఒప్పందం..**

రేవంత్ రెడ్డికి భారతీయ జనతా పార్టీతో ఉన్న లోపాయికారి ఒప్పందం వల్లే బండి భగీరథ విషయంలో ఇంకా అరెస్టు జరగలేదని విమర్శించారు. కేసును నీరు గార్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిందని.. రాష్ట్రంలో జరిగే ప్రతి పోక్సో కేసు పై సిట్ వేసి విచారణ చేస్తారా? అంటూ విమర్శించారు. కేంద్ర సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ సామాజిక బాధ్యతగా బేషరతుగా తన కుమారుడిని పోలీసుల ఎదుట హాజరుపరిచి విచారణకు సహకరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కేసును నీరుగార్చాలని ప్రయత్నాలు చేస్తే కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేసి రాజకీయాల నుంచి తప్పుకోవాలని అరూరి రమేష్ డిమాండ్ చేశారు.

**శాంతి భద్రతలు కరువయ్యాయి...ఎక్కడచూసిన దాడులు దౌర్జన్యాలు..**

10 ఏళ్లలో కెసిఆర్ హయాంలో ఆర్థికంగా అభివృద్ధి చెందితే రెండున్నర ఏళ్లలో క్రైమ్ లో అభివృద్ధి చెందింది. రాష్ట్రంలో రెండున్నర సంవత్సరాలు అయినా ఒక్క పెట్టుబడి రాలేదు కానీ రోజుకో అత్యాచారం జరుగుతుంది. ఇకనైనా ప్రభుత్వం మేలుకొని బాధితులకు తగిన న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బిక్షపతి,పిఎసిఎస్ చైర్మన్లు వనం రెడ్డి,జక్కు రమేష్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు తుల్ల కుమార్,పట్టణ మాజీ అధ్యక్షులు మధు,కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలి

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిజిపి సూచనలు**

ఖమ్మం, మే 13 ( వాయిస్ టుడే ) : బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా వివిధ శాఖల అధికారుల సమన్వయం, పటిష్టమైన ముందస్తు ప్రణాళిక, క్షేత్రస్థాయి పర్యవేక్షణతో విజయవంతం చేయాలని రాష్ట్ర డీజీపీ సీవీ.ఆనంద్ అధికారులు సూచించారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని పోలీస్, పశుసంవర్ధక, రెవెన్యూ, మున్సిపల్ శాఖల ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ లో డీజీపీ మాట్లాడి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో చెప్పటిన చర్యలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ వివరిస్తూ.. గోవధను నిరోధించడానికి, అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లాలో ఏడు చెక్ పోస్టు ఏర్పాటు చేసి పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో కూడిన ఉమ్మడి బృందాలతో 24/7 తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పశువైద్యుల ధ్రువీకరణ పత్రాలు లేకుండా జంతువులను రవాణా చేస్తే జప్తు చేస్తున్నామని, అదేవిదంగా సరైన ధృవీకరణ పత్రాలు కలిగి ఉండి నిబంధనలకు అనుగుణంగా రవాణా చేసే వాహనాలకు ఆటంకాలు కలగకుండా చర్యలు తీసుకుంటామని వివరించారు. అనుమానాస్పద చర్యలు, పశువుల అక్రమ రవాణాపై సమాచారం అందించడానికి పోలీసు కామాండ్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659111 కు కాల్ చేయవచ్చని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఇప్పటికే గో రక్షక కమిటీలతో,ముస్లిం మత పెద్దలు, ఖురేసి కమిటీ సభ్యులతో వేరువేరుగా సమావేశం ఏర్పాటు చేసి చట్టాన్ని చేతిలో తీసుకొని శాంతి భద్రతల సమస్య సృష్టించొద్దని అవగాహన కల్పించమన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మత సామరస్యానికి చిహ్నంగా బక్రీద్ పండుగ నిర్వహించుకునేలా పటిష్ట ప్రణాళికతో ముందుకు పోతున్నామన్నారు.గోవులను రక్షించడంలో భాగంగా పోలీస్ శాఖ వాహనాలను సీజ్ చేసినప్పుడు గోవులను గోశాలకు తరలించినప్పుడు వాటికి.. దానా అందించడానికి మున్సిపల్ శాఖ తరపున చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జంతు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, మున్సిపల్ అధికారుల సహకారంతో తొలగించే చర్యలు తీసుకుంటునట్లు తెలిపారు. వీడియో కాన్ఫిరెన్స్ లో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం, ఏసీపీలు రమణమూర్తి, సారంగపాణి, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ విద్యార్థులకు ఘన సన్మానం

ఖమ్మం, మే 13( వాయిస్ టుడే ): స్థానిక ఎస్ ఆర్ బి జి ఎన్ ఆర్ కళాశాలలో బుధవారం నాడు ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా మూడో రోజు విద్య వారోత్సవాలలో వార్షిక విద్యా సంవత్సరాల్లో వివిధ విభాగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎస్ఆర్ బిజి ఎన్ఆర్ కళాశాల స్థలదాత గెంటేల నారాయణరావు మనవరాలు అన్నపూర్ణ విద్యార్థులను నగదు బహుమతులు, మెమెంటోలతో కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా ఇతర అతిథుల చేతులమీదుగా సన్మానించారు. అదేవిధంగా వివిధ కంపెనీల్లో ప్లేస్ మెంట్ పొందిన విద్యార్థులను,గత నాలుగు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ అధ్యాపకులుగా అవార్డులు తీసుకున్న డా.సత్యవతి, డా.సునంద, డా.ఓంకార్, డా.డి.శ్రీనివాసులను సన్మానించారు. అనంతరం పొలిటికల్ సైన్స్ -కామర్స్- సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచులతో పరిశ్రమ అనుసంధానిత కోర్సుల పై జరిగిన అవగాహన సదస్సులో సర్పంచుల ప్రతినిధి గా కళాశాల పూర్వ విద్యార్థి , వెంకటాయపాలెం సర్పంచ్ కాపా ఆదినారాయణ పాల్గొని కళాశాల పూర్వ విద్యార్థిగా జ్ఞాపకాలను, ఔన్నత్యాన్ని పంచుకున్నారు.అనంతరం సన్మానాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్ శాస్త్రి,డా.శ్రీనివాస్ ఐ.క్యూఏసి కోఆర్డినేటర్ సునంద, అనితకుమారి సర్వేశ్వరరావు, బంగారి, డా.రవివర్ధన్, యాలాద్రి వివిధ విభాగాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష రద్దుకు నిరసనగా బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

కరీంనగర్, మే 13(వాయిస్ టుడే): నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి మోదీ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమంటూ, నీట్ పరీక్ష రద్దుకు నిరసనగా బీఆర్ఎస్వీ జిల్లా మాజీ అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌక్ లో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే!దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును బీజేపీ సర్కార్ అంధకారంలోకి నెట్టింది.ఇలా పేపర్ లీకేజీల ద్వారా ఇప్పటి వరకు 53 లక్షల పై చిలుకు విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడింది అని అన్నారు.ఇలా పేపర్ లీకేజీ కాకుండా జరిగితే దారుణమైన శిక్షలను విధించేలా ప్రత్యేక చట్టాన్ని తేవాలని డిమాండ్ చేశారు.పరీక్ష నిర్వహణలో 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' ఘోరంగా విఫలమైంది.పగలు రాత్రి కష్టపడి చదివిన విద్యార్థులకు మోదీ ప్రభుత్వం ఇచ్చే బహుమతి పేపర్ లీకేజీలా?బీజేపీ పాలిత రాష్ట్రాలు ఇప్పుడు పేపర్ లీకేజీలకు కేరాఫ్ అడ్రస్‌గా మారాయి. రాధాకృష్ణన్ కమిటీ సిఫార్సులను తుంగలో తొక్కివేల కోట్లరూపాయలు సొమ్ము చేసుకోవడానికే ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించడం లేదు.నైతిక బాధ్యత వహిస్తూ ఎన్టిఏ డైరెక్టర్ జనరల్,కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి.విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం సిగ్గుచేటు.లీకు వీరులను కఠినంగా శిక్షించాలి,ఇక ముందు ఇలా జరుగకుండా వీరికి ఉరిశిక్ష విధించాలి,అకడమిక్ క్యాలెండర్ దెబ్బతినకుండా వెంటనే పకడ్బందీగా పరీక్షా తేదీలను ప్రకటించాలి.ఈ ధర్నాలో బీఆర్ఎస్వీ శాతవాహన యూనివర్సిటీ బిఆర్ఎస్వి ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్, నగర బిఆర్ఎస్వి అధ్యక్షులుబొంకూరి మోహన్, నారదాసు వసంత్ రావు, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి,వడ్లకొండ పరుశరామ్, అన్వేష్, సోహెల్,క్రాంతి, శ్రవణ్,రవి గౌడ్ పాల్గొన్నారు.




## బండి భగీరథ్‌ను కఠినంగా శిక్షించి, సంజయ్ కుమార్ మంత్రి పదవి తొలగించాలి

**ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి బీర్ల పద్మ,కొట్టె అంజలి డిమాండ్**

కరీంనగర్, మే 13(వాయిస్ టుడే): మైనర్ బాలికపై అత్యాచార కేసులో ఫోక్సో కేసు నమోదై ఆరు రోజులైన బండి సాయి భగీరథ్ ను తక్షణమే అరెస్ట్ చేసి,కఠినంగా శిక్షించాలని, అలాగే కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను తక్షణమే మంత్రి పదవి నుండి తొలగించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్.ఎఫ్. ఐ డబ్ల్యు కరీంనగర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బీర్ల పద్మ, కొట్టె అంజలి డిమాండ్ చేశారు.బండి సంజయ్ కొడుకు సాయి భగీరథ్ ను అరెస్ట్ చేయాలని స్థానిక కమాన్ చౌరస్తా వద్ద భారత జాతీయ మహిళా సమాఖ్య కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగిందని అంజలి,పద్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై బిజెపికి చెందిన నేతల అఘాయిత్యాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని,దేశంలో అనేక మంది ఎంపీలు, ఎమ్మెల్యే లు,వారి కుటుంబ సభ్యులు మహిళలపై మైనర్ బాలికలపై అత్యాచారాలు చేస్తూ,హత్యలు చేస్తున్నారని ఆరోపించారు.కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు,కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కొడుకు సాయి భగీరథ్ మైనర్ బాలికపై అత్యాచారం చేశాడని బాలిక తల్లి ఆరు రోజుల క్రితం ఫోక్సో కేసు పెడితే ఇప్పటి వరకు ఆయనను అరెస్ట్ చేయలేదంటే సభ్యసమాజం తలదించుకునే పరిస్థితి ఏర్పడిందని,రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ కేసు నమోదైనప్పటికీ చూసి చూడనట్లుగా వ్యవహరించడం వెనుక ఆంతర్యం ఏంటో అర్థం కావడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి,పోలీస్ అధికారులకు మహిళలమీద ఏమాత్రం గౌరవం ఉన్నా తక్షణమే నిందితుడు బండి భగీరథ్ ను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బండి సంజయ్ ను మంత్రి పదవి నుండి తొలగించాలని పద్మ,అంజలి డిమాండ్ చేశారు.బండి భగీరథ్ ను అరెస్ట్ చేయాలనీ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి పదవి నుండి బండి సంజయ్ కుమార్ ను తొలగించాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యు కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కమాన్ చౌరస్తా వద్ద నిరసన చేపట్టారు.

## ముంపు ఏరియాలో పండిన వరిపంటను కొనుగోలు చేయండి

**తహసీల్దార్‌ను కలిసిన భాధిత రైతులు**



తిమ్మాపూర్,మే 13(వాయిస్ టుడే); ముంపుకు గురై ఎల్ఎండి కు దూరంగా ఖాళీగా ఉన్నటువంటి భూములలో ఒక సీజన్ వ్యవసాయం చేసుకుంటూ పండించిన వరి పంటను అధికారులు కొనుగోలు చేసేలా సహకరించాలని రామక్రిష్ణకాలనీ గ్రామ భాధిత రైతులు మండల తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఎల్ఎండి రిజర్వాయర్ పరిధిలో ముంపుకు గురైన వారి స్వంత భూములలో సుమారు 70 మందికి పైగా గత 25 ఏళ్లుగా వ్యవసాయం చేసుకుంటూ తద్వారా వచ్చిన పంటలను అమ్ముకుంటూ వారి కుటుంబాలను పోషించుకుంటున్నారని,ఇలా పండించిన వరి ధాన్యాన్ని స్థానిక కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేయడం లేదని వారి వెంట వచ్చిన బీజేపీ నాయకులు,న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి తహసీల్దార్ కు వివరించారు.వ్యవసాయం తప్ప వేరే పనులు అలవాటు లేని సదరు రైతులు ఇలాంటి భూములలో పండిస్తున్న పంటలను మానవతా దృక్పథంతో ఆలోచించి కొనుగోలు చేయాలని వినతిపత్రం ద్వారా కోరారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇటువంటి సమస్యలు ఎదురైనప్పుడు రైతు ద్వారా ధ్రువీకరించిన పత్రంనకు వ్యవసాయ అధికారి ద్వారా అనుమతి తీసుకొన్న తర్వాత కొనుగోలు చేశారని అదే విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులకు నివేదించి కొనుగోలు చేసేలా సహకరించాలని రైతులు గోనెల భూమయ్య, గంగు రాజమల్లు, కోతి మల్లేశం,ఆవుల లచ్చయ్య, గంగు తిరుపతి,అట్ల అంజయ్య, బీజేపీ నాయకులు గడ్డం అరుణ్, కోతి రాజు తహసీల్దార్‌ను కోరారు. ఉన్నతాధికారులకు నివేదించి సమస్య పరిష్కారం చేస్తానని తహసీల్దార్ హామీ ఇచ్చారు.



## వరి ధాన్యం కొనుగోలు పరిశీలనకు మొబైల్ టీమ్

కరీంనగర్, మే 13(వాయిస్ టుడే): జిల్లాలోని 319 కొనుగోలు కేంద్రాల ద్వార వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుంది.కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత ట్యాగుడ్ రైస్ మిల్లర్లకు రవాణా చేయడంలో భాగంగా ఎటువంటి ఇబ్బందులకు తలెత్తకుండా మండల స్థాయిలో మొబైల్ టీమ్లను ఏర్పాటు చేశారు.ఈ టీంకి సంబంధించిన మండల తహసిల్దారు టీం లీడర్ గా వ్యవహరిస్తున్నారు.ఇందులో భాగంగా ఎక్కువ ధాన్యము వచ్చే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గుర్తించడం జరిగింది.కరీంనగర్ రూరల్, చొప్పదండి, గంగాధర, రామడుగు,గన్నేరువరం, చిగురుమామిడి,కొత్తపల్లి మండలాలలో వరి ధాన్యం అతికముగా వున్నందున స్పెషల్ టీంలను ఏర్పాటు చేయడం జరిగినది.కొనుగోలు వేగవంతము చేయు ప్రక్రియను పర్యవేక్షణ గాను ఈ టీంలు పనిచేస్తాయి మరియు వీటి పర్యవేక్షణ విధానంను జిల్లా స్థాయిలో పరిశీలించడం జరుగుతుంది. ప్రతి నియోజకవర్గ స్థాయికి ఒక పర్యవేక్షణ అధికారి బృందాన్ని మరియు డివిజన్ స్థాయిలో పర్యవేక్షణ అధికారుల బృందాలను ఏర్పాటు చేశారు ఈ బృందాలలో సివిల్ సప్లై, రెవెన్యూ,పోలీసు,ట్రాన్స్పోర్ట్, మొదలగు శాఖలు పనిచేయుచున్నాయి. కొనుగోలు కేంద్రాలలో గాని, ట్రాన్స్పోర్ట్ విషయంలో గాని, మిల్లర్ల విషయంలో గానీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు సజావుగా సాగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.



## డిప్యూటీ మేయర్‌ను కలసిన నూతనంగా ఎన్నికైన ఆటో కార్మిక సంక్షేమ సంఘం కార్యవర్గం

**ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం**

కరీంనగర్, మే 13(వాయిస్ టుడే): కరీంనగర్ ఆటో కార్మిక సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డిప్యూటీ మేయర్ మరియు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావును వారి క్యాంపు కార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలిసి ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించారు.ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు గారు నూతన ఆటో కార్మిక సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులను అభినంది శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘం ముఖ్య నాయకులు మరియు కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బండారి సంపత్ పటేల్,ముఖ్య నాయకులు రామచంద్రం ,కోశాధికారి చిట్టిమల్ల నాగభూషణం, ఉపాధ్యక్షులు కొత్తూరి సత్యనారాయణ,ఈరవేని కుమార్,కుక్కట్ల సంపత్,సహాయ కార్యదర్శులు వడ్లకొండ శ్రీనివాస్, ఇరుకుల్ల మహేష్,మీర్జా అలీ బేగ్, ప్రచార కార్యదర్శి యాకూబ్,ఈసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్,బీర్ల రాజు, పరమేశ్వర్,సలీమ్ పాల్గొన్నారు.



## ప్రతి గింజను కొనుగోలు చేస్తాం...

**రైతులు ఆందోళన చెందవద్దు**

**అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి**

**వెలిచాల ధాన్యం కొనుగోలు సందర్శన**

రామడుగు, మే13(వాయిస్ టుడే):ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న అని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.రామడుగు మండలం వెలిచాల గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సేవలు,సహకార సంఘం పనితీరును ఆయన స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత పాటిస్తూ రైతులకు వేగవంతమైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కొనుగోలు చేసి,మిల్లులకు త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.స్థానిక రైతులతో మాట్లాడిన అదనపు కలెక్టర్,ప్రభుత్వం రైతుల పక్షాన నిలుస్తోందని, ప్రతి గింజను కొనుగోలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి నర్సింగరావు,రామడుగు తహసీల్దార్ రాజేశ్వరి, సహకార సంఘం ప్రతినిధులు,వ్యవసాయ శాఖ అధికారులు,సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రైతులను నిలువునా దోచుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దందాపై సుంకె రవిశంకర్ ఫైర్**



చొప్పదండి, మే 13(వాయిస్ టుడే): చొప్పదండి నియోజకవర్గంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తిగా అవ్యవస్థకు గురై రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మండిపడ్డారు గంగాధర,రామడుగు, మల్యాల,బోయినపల్లి,చొప్పదండి మండలాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల పరిస్థితిని తీవ్రంగా తప్పుబట్టారు.వెదిర గ్రామ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆయన రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర ఇవ్వాల్సింది పోయి కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నను నిలువునా దోచుకుంటోంది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.నియోజకవర్గంలోని దాదాపు 160 గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ ఇప్పటివరకు సరైన కొనుగోళ్లు జరగడం లేదని విమర్శించారు.వెదిర కేంద్రంలోనే 10 వేల నుంచి 15 వేల బస్తాలు పేరుకుపోయాయని,లారీలు రాక ధాన్యం తరలింపులు పూర్తిగా నిలిచిపోయాయని తెలిపారు.వర్షాలు పడితే రైతు ఏడాది శ్రమ మొత్తం నీటిపాలవుతుంది.కానీ ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదు అని మండిపడ్డారు.కొనుగోలు కేంద్రాల్లో ఒక్కో బస్తాపై మూడు కిలోల తరుగు తీస్తున్నారని,బీ గ్రేడ్ పేరుతో ఒక్కో క్వింటాల్‌పై రూ.20 వరకు రైతుకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు.అదేవిధంగా 7 నుంచి 8 కిలోల వరకు అదనంగా కట్ చేస్తున్నారని రైతులు తన దృష్టికి తీసుకొచ్చారని పేర్కొన్నారు.ప్రైవేట్ వ్యాపారులు కూడా మద్దతు ధర కంటే తక్కువకే ధాన్యం కొనుగోలు చేస్తున్నారని,రైతు ఏ దారిలో చూసినా నష్టపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.